


కీర్తనలు

భక్తి,జ్ఞాన భజనలు,పాటలు

భక్తజనరంజని కీర్తనలు





సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050018284

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ

శ్రీమేధా దక్షిణామూర్తయేనమః.

భక్తజనరంజనికీర్తనలు,

ఇయ్యది. వెల్లటూరిగ్రామవాస్తవ్యులును

మంత్రశాస్త్రప్రవీణుడునునగు

తంగిరాల - శేషయ్యాకవిచే రచియింపబడి

వెల్లటూరిగ్రామవాస్తవ్యులును. సంగీతసాహిత్యవిద్యా

ప్రవీణులును, చియ్యాళిరాజు, శ్రీరుక్మాం

గదమహారాజు, చరిత్రగ్రంథకర్తలును

శ్రీసాంబ్రాజ్యప్రదాయినీపత్రికాధి

పతులునునగు తంగిరాల

లక్ష్మీనారాయణశాస్త్రిగారిచే పరిష్కరింపబడి.

చెన్నపురి

వ- ముకుందునాయుడువారి,

శ్రీగోపాలవిలాస ముద్రాక్షరశాలయందు

ముద్రింపించిప్రకటింపబడెను,

మొదటికూర్పు - 1000 కాపీలు.

మార్చినెల - 6 తేది, 1911 సం॥

ప్రకటన.

ఆర్యులారా.

మనవియువిజ్ఞాపనము

గుంటూరుజిల్లా తెనాలితాలూకా వెల్లటూరి గ్రామ వాస్తవ్యులును సంగీతశాస్త్ర ప్రవీణులును. నైజాంయిలాకా మంగళపల్లి గ్రామవాస్తవ్యులును, సకలవిద్యా ప్రవీణులును నగు స్వగురు శ్రీపూరుకంటి కృష్ణావధానిగారి ప్రియశిష్యుండగు తంగిరాల కేశయ్యగారిచే రచియింపబడిన భక్తజన రంజనియను యీ గ్రంథమునందు ఆంధ్రకవనముతో వ్రాయబడిన హరిహర ఆంజనేయ అంబకృతులను పెళ్లిపాటలను జావళీలను పెద్దలందరును చిత్తగించి సానోల్లాసముతో ఒప్పులు తప్పులన్నియు సవరించిగో సెవు న్యాయముగానన్ను ధన్యునిజేయగలందులకు మిక్కిలి ప్రార్థించుచున్నాను.

ఇట్లు - విధేయుడు

తంగిరాల కేశయ్య.

శ్రీ

శ్రీమహాగణాధిపతయేనమః.

శ్రీమేధాదక్షిణామూర్తయేనమః.

శ్రీహయగ్రీవాయనమః.

విఘ్నేశ్వర ప్రార్థనా.

రాగం - హిందూస్తాని కాఫి - చాపుతాళం.

౧. గౌరిపుత్రనిన్నునామది । గావుమనుచు వేడితి ।
గావుమనుచు వేడితి । నను గావుమనుచు వేడితి॥ గౌరి॥

౨. శౌరిసహోదరకుమార । జేశెదనీ సేవర ।
జేశెదనీ సేవర । నేజేశెదనీ సేవరా॥ గౌరి॥

3. జాలమింక యేలతంగి । రాల శేషయ పాలక ।
రాలశేషయపాలక । తంగిరాల శేషయపాలకా॥ గౌరి॥

రాగం - జంఝూటి - ఆదితాళం.

శ్రీగణనాయక । వేగమె బ్రోవర ।
బాగుగనీపద । భక్తినేమరువను॥ శ్రీగణ॥

౧. నిక్కముసీకునే । మొక్కుచుపూజలు ।
జక్కగజేసెద । గ్రక్కునగైకొను॥ శ్రీగణ॥

౨. మరియును జగమెల్ల । దిరుగుచువాసుల ।
కరుణతోజూచుచు । వరములొసంగర॥ శ్రీగణ॥

3. గిరిజాప్రియసుత । సురమునిపూజిత ।
ధరణిలో శ్రీశ్వేత । పురపరిపాలక॥ శ్రీగణ॥

౪. వాసిగఁ దంగిరాల । శేషయ కవినుత ।
ఆసఁ జెందితిరా । వాసవార్చితపద॥ శ్రీగ॥

శ్రీ సరస్వతీ ప్రార్థన.

రాగం - హిందూస్థానికాఫి - అటతాళం.

వాణీ అలివేణి । వేణిసైకత । శ్రోణీ అజురాణీ ॥
నను బ్రోవ ॥ వాణీ అలివేణి॥

౧. లోపములను వీడ । బాపి యీ కీ దయ ।
జూపవె ఓజవనీ ॥ నా పాలి శ్రీ ॥ వాణీ॥

౨. పల్లవపాణి గా । యుల్లమునలోఁ జు ।
పెల్లుగ వేడెదను । ప్రీతితోను ॥ వాణీ॥

౩. శారదసమానే । కోరి వేడితినా ।
నేరములను నెంచకే॥ నీరజనేత్రి ॥ వాణీ॥

౪. శ్వేతపురవిహారిణి । శేషకవిపోషిణి ।
పాతకసంహారిణి। భవాని ॥వాణీ॥

రాగం - జంఝూటి - చాపుతాళం.

అజుని రాణి నిన్ను మదిని । భజన జేసెద ।
నా మదిని । భజన జేసెద ॥ అజుని రాణి ॥

౧. సుజనపోషణి । నిను- నిజముగ నమ్మితి । త్రిజగద్రూపిణి ।
భుజగవేణి। విజయము నొసగుమా॥ అంబ ॥ అజుని॥

౨. జాలి మేలనే । తంగి-రాల శేషయ । పాలిని పరాత్పరి బహు।
పాపసంహారి ॥ యంబ॥ అజుని రాణి॥

శ్రీకామేశ్వరీ దేవ్యైనమః.

ఇష్టదేవతాప్రార్థన

ఇంగ్లీషుమెట్టు - చాపుతాళం.

కామశ్రీకామేశ్వరీమ్ । గాపుమమాహేశ్వరీమ్ ।
కామజనకసహోదరీమ్ । కల్యాణప్రదాయినీమ్ ॥ కామ॥

౧. సామజగామినీ । సరసిజలోచని । కామకోటిసుందరి ।
కౌమారిప్రియసతి ॥ శివెశివె ॥ కామ॥

౨. దోషహారిణీ । నిజ - దాసపోషణి । శేషయకవిపాలినివర ।
శ్వేతపురవిహారిణి ॥ వాసవార్చితే । వనజభవనుతే ।
ఈసరాజ్ఞికే । వాసిని । దాసుని । దోసములెన్నకవే ।
శివెశివె ॥ కామశ్రీకామేశ్వరీమ్ ॥

శ్రీ సద్గురవే నమః.

గురుప్రార్థన.

రాగం - ముఖారి - ఆదితాళం.

గురువరసిపద । సరసిజములనెద । మరువగజాలర ।
మనవినివినవేర ॥ గురువ ॥

౧. భక్తిచేగురుపూజా । సక్తితోసల్పుటకు ।
యుక్తియునెరుగక । యుంటినిక బ్రోవుము స॥ద్గురు॥

౨. ధారుణిదత్తాత్రేయా । ధాముడై మెగయుచున్న ।
పూరుకంటికృష్ణపరి । పూర్ణానందామూర్తియా॥గురు॥

౩. స్థిరముగ శ్రీశ్వేత । పురమున నెలకొన్న ।
ధర శేషయాఖ్యుని । ధన్యునిజేయుమన్న ॥ గురువర॥

సుకవిస్తుతి.

రాగం - పూరికళ్యాణి - ఆదితాళం.

౧. కొనియాడెద । సుకవులమదిని ॥ వినయముతోను ।
కవివాల్మీకిని । వనచరోత్తముని । వ్యాసాదిమునులనెల్ల ॥ కొని॥

౨. తక్కనకవుల । నెక్కువబోగడి ।
చక్కగకృతిని । చయ్యానజెప్పనొప్పు ॥ కొని॥

3. నాలాయము గతంగి । రాలశేషకవియా ।
లీలజేయుకృతిని । లాలితముగవినగమవిని ॥ కొని॥

వ॥ అని యిష్టదేవతాప్రార్థనంబును సుకవికుకవి నమస్కార తిరస్కారంబులున్ గావించి భగవత్ప్రార్థనంబున కనుగుణ్యముగ గొన్ని కీర్తనలరచియింప తలంపుగలిగి తత్పోత్సాహ మూర్తైదుడను నోసటతిలకంబుగ అస్మద్వంశంబును వర్ణించి వినుతించెద॥

గీ. తంత్రిస్థానంబు సుఖసంపత్స్యమానగ ।
విశదముగ జ్జపదిన యొంగనసంపలమై ।
నను సేవిలంగ దొడరాన వేడ్క మీర ।
అనఘులెల్లరు బాచియాసంలవముగ॥

వ॥ అదెట్లనిన॥

సీ. స్నానాద్యనుష్ఠాన సత్క్రియలొనరించి । భూసురంబుగవిప్రవరులతోటి ।
ప్రాభవంబుగాతమ రాజ్యంబు పాలించు రాజ్యాధిపతులచే పూజ్యమ
గుమ । వాణిజ్యమునరించివాసికెక్కుచు సత్య వర్తనగల వైశ్య వరులతోటి ।
సకలఘాతకములుసమయించితిరిగను ఘనభక్తిగల శూద్ర జనులతోడ ।
సుందరంబైన శ్రీరామ మందిరములు । రయుక్తిపరులైన శ్రీహరిభక్తవరు
లు । కృష్ణపశ్చిమధరిని సంతుష్టితోను విలశితంబగు నీభువిన్ వెల్లయూరు

వ॥ తత్పురంబున॥

సీ. నాలాయముగతంగిరాలవంశంబున సుగుణాకరుండైన సుజనుడెవడు ।
శ్రమించగానల శ్రీవత్ససగోత్ర పరశుద్ధితని । జేయుసరసుడెవడు ।
వెల్లటూరియందు విలశిల్లుచున్నట్టి మనుజనాళికెల్ల ఘనుడెవండు ।
వేదశాస్త్రంబుల వేడ్కతోజదివిన భూసురవరులలో పూజ్యుడెవడు ।
సదయహృదయుడు సద్గుణశాలియనగ । గార్హపత్యంబునకు దగున
గుడనగ । సరసిజాక్షుని సత్కథాశ్రవణుడనగ । యలరెన్నశింహా

క. అనఘుడున్నృశింహాఖ్యున ।
కనుసుబ్రహ్మణ్యుడనెడుకొమరుడుగలిగెన్ ।
మనమునసంతసమందుచు ।
వనజాక్షునిదలచెనుతుదుపవర్ధిలునటులన్ ॥

ఉ. శుభదినమందుతజ్జనుడు సొంపుగధామినిజననమొందగా ।
విభవముతోడబ్రాహ్మణుల వేగమె తా బిలిపించివేడ్కతో ।
యబలునకప్పుడునామకిరణంబును జేసెనుబ్రేమతోడుతన్ ।
సభయొడుసుబ్రహ్మణ్యుడని సర్వజనంబులుబిలిచిరయ్యెడన్ ॥

గీ. ఇటులకాలంబుగడుపుచోదింపుగాను ।
బ్రహ్మచర్యంబునొందె సుబ్రహ్మణ్యుడంత ।
మంత్రశాస్త్రాదివిద్యల మర్మమెల్ల ।
నెరిగిపండితుడయ్యెను నీకృపను ॥

క. వేదంబును శాస్త్రంబును ।
మోదంబుగజదివిప్రాగ్ర పుణ్యఫలమున ।
న్నాధించెమంత్రవేత్తల ।
వాదంబులనెల్లగెల్చి వర్ధిలెభువిపైన్ ॥

వ॥ మరియు॥

క. పరిణయమునుజేయగదల ।
చిరిసుబ్రహ్మణ్యునకునస్థిరహృదయుండై ।
కరిచర్మవసనురాణిని ।
సరగునబ్రార్థించెజనని జనకులువేడ్కన్ ॥

వ॥ ఆసమయంబున॥

గీ. పరగనీభువి చినకళేపల్లియందు ।
వెలయువెంపటిపల్లయ్యావిలసితముగ ।
భార్యవెంకమ్మవలన సంభావితముగ ।
గడపెగార్హస్థ్య మార్గంబుఘనముగాను॥

క. అంతటనలుగురితనయుల ।
నింతులనైదుగురిఁగనియె నింపుదలిర్పన్ ।
చింతయులేకయయ్యిందర ।
సంతసమునఁబెంచెజనని జనకులువేడ్కన్ ॥

క. యీసుదతిపంచికంబులో ।
వాసిగసుగుణవతియునగుసుబ్బమ్మయు వేడ్కన్ ।
శ్రీసతివలెదాఁబెరుగుచు ।
భాసురసత్కీర్తితోడ బరగెధరిత్రిన్ ॥

క. ధరణీనిసుబ్రహ్మణ్యుఁడు ।
పరిణయమును జేసుకొనెను బ్బమ్మను వేడ్కన్ ।
కరిరాజవరదుకరుణను ।
వరసంతతిగలిగెపుత్ర వాంఛయుదీరన్ ॥

వ॥ అదెట్లనిన॥

సీ. వెంకటేశ్వరుకృపావీక్షణంబున గలిగె వెంకటాచలపతి వెలసెనొకడు ।
శేషశయనునిదయ విశేషంబుచేఁ గల్గె శేషయ్యయుగమును జెన్నుమీర ।
కామకామేశ్వరికరుణచేనుదయించె కామయ్యయను యింతిఘనముగా త్రి
పురసుందరిమంత్ర స్మరణచేజనియించె సుందరమ్మయు నెంతొ నందముగను
వెలసెనరశింహుఁడనుగాతులవిలసితముగ । ప్రాక్యమున నేమి నోచనో
పుణ్యజలము । సుబ్రహ్మణ్యుఁడుగనె సుతులసువతిగముల । ధరణిలోన
కుమారుని శిరములనగా ॥

క. గలిగినసుతులనుసుదతుల ।
విలసితముగ పెద్దగాను బెంచియుతనకిం ।
పలరగప్రియసతితోడను ।
అల కౌమ్రశ్వేతపురము నందుఘనుండై ॥

వ॥ అంతకొంతకాలంబునకు॥

క. తనయులధరపైవిడచియు ।
జనకుడుజనెజింతదీర స్వర్గంబునకున్ ।

ఘనమైనతల్లిమిక్కిలి ।
తనసంతతి యైనమమ్ము। తథ్యముబెంచెన్॥

గీ. పెంచిపెద్దజేసి ప్రేమతోశుభకార్య ।
ములనుమాకొనర్చి మోదమలర ।
అంతవీరిలోన జింతదీరగ శేష ।
కవియటంచునాకు గలిగెనేగ ॥

సీ. బాల్యంబువిడవగా బ్రహ్మచర్యమునొందమాతండ్రి కృపగదామహాని
నరయు। బ్రహ్మచర్యమువదలి పరిణయంబునునొందమాతల్లికరుణగా
మహానినరయు। కవితాప్రచారంబుగని ప్రోత్సాహమిచ్చుటమద్గురుకృపయె
గా మహానినరయు। మంత్రశాస్త్రమునుసమగ్రంబున గ్రహింపమా
తండ్రి కరుణెగామహానినరయు। రాజవైద్యంబును బాలపూజ్యతయు
ను। గలిగిసుజనుల చేతను ఘనము గాను । స్తుతులనొందంగగలిగినశుభ
ములన్ని। పరమశివాంబదండ్రి సద్గురుకరుణగాదె ॥

సీ. శ్రీరాముఁనొకనాడుచిత్తమందుదలంచిగణనాథునకునమస్కరించి మొసగి
శారదాంబనుమది సంస్తుతులనుజేసి గురువరు పదములగురినినిల్పి।
కరుణతోలలితాత్రిపురసుందరిని నెద గొల్చియాదిదేవిజనుల్ ఘనతలెన్న।
వరభక్తజనులకు వందనంబులొనర్చి సభ్యులందునా పాటకునిల్పి।
క్షితినికృష్ణార్పణంబుగా కృతిని జేయు। దంచిహరిహరయంబకృతులను
పెండ్లి। పాటలనుజావళులనునే పాటిగాను। చెప్పి ప్రకటించితినిబు
ధుల్ చిత్తగింప॥

౨. భద్రముతో రామ। భద్రునిదలచుచు।
నిద్రమరచిగురు। ముద్రనుజూడ॥ కెందుకు॥

౩. మరువకమదిలో। మాధవనామము।
మరిమరిదలచుచు। మధురముగ్రోల॥ కెందుకు॥

౪. ఆటలుపాటలు। బోటులకూటిమి।
ఘూటనిఖేచరి। బాటమెరుగ॥ కెందుకు॥

౫. యుక్తినిమంత్రా। శక్తినిగురుశ్రీ
భక్తివిజ్ఞప్తిను। ముక్తినితెలియ॥ కెందుకు॥

౬. వాసిగశ్వేతపురీశతంగిరాల।
శేషయకవిహృదశ్రీయేశునిదలచ॥ కెందుకు॥

రాగం- మధ్యమావతి - అటతాళం.

రారశ్రీరఘురాఘువ। శ్రీరామచంద్ర॥ రా॥
రారశ్రీరఘురాఘువాయని। కోరిమదిలోవేడితినినా।
నేరమెంచతగదురా। నీరజలోచనభళిభళి॥రా॥

౧. ప్రీతితోనినుకుశికసుతుడు। ఖ్యాతిగాదనవెంటగొనిచన।
పాతకియౌతాటకినిద్రుంచి। దాతయైయాగంబునుగాచిన॥ రార॥

౨. ధాటిగయామౌనివెంబడి। బాటనడచిరాగరాతికి।
సూటిగపాదంబుదాకిన। బోటియైయాయహల్యనిలచెను॥ రారా॥

౩. యుల్లమలరగహరునివిల్లు। పెళ్లుపెళ్లునవిరచియంతట।
పల్లవాధరియైనసీతను। కొల్లగాపరిణయమునొందిన॥రార॥

౪. మాతపితరులవాక్యములను। ప్రీతితోగైకొనియువేగమె।
సతినిసోదరువెంటగైకొని। నీతిగానడవికినేగిన॥ రారశ్రీ॥

౫, చుప్పనాతినిలక్ష్మణునికి। ఒప్పగించిముక్కుచెవులను।
తెప్పననుగోయించిదనుజుల। దర్పమణచినరఘుకులోద్భవ॥ రా॥

౬. వాలినొక్కకోలనేసి। లాలితంబుగనలసుగ్రీవుని।
నేలుకొమ్మనిరాజ్యమొసగిన। మేలుదారవని వేడుకొంటిని॥ రార॥

౭. దశముగూర్చుకలంకలోపల । నుండురాక్షససైన్యములను ।
ద్దండకోపావేశములతో । చెండిశిరములజయమునొందిన ॥ రార॥

౮. దండమనగవిభీషణుని । నీ-అండిజేర్చుకురావణునితో ।
దండమూతోదశశిరములనుభువి । తుండెములుగనుగొట్టివేగమె॥

౯. సీతనప్పుడునగ్నిగుండ। జ్యోతిలోపలజొచ్చమనినెర ।
దాతవైబ్రోచుచునుబల్ప్రప । ఖ్యాతిగనునయోధ్యకేగిన ॥ రార ॥

౧౦. పట్టుగనుభువిరాజులందరు। పట్టణంబునలంకరించుగ'
చుట్టునిలచియుసురలుబొగడగ ।పట్టభద్రుడవైశెలంగెడి ॥ రార॥

౧౧. వాసిగనుభువిస్వేతపురని। వాసవర్శీచన్నకేశవ ।
భాసురముగనుతంగిరాలు। శేషయాఖ్యుని నేలుదయతో ॥ రార ॥

రాగం - కరహరప్రియ- అటతాళం.

ఏలరననుబ్రోవపరా। కేలరాశ్రీపాలకా ।
నీలమేఘశరీరనినునే చాలనమ్మియుంటిరా ॥ ఏల॥

౧. దిక్కుడనునీపాదములపై । భక్తినునువాజాలరా।
ముక్తిమార్గముబాపినమని । భక్తవత్సలగావరా॥ ఏల॥

౨. కంససంహరవేగమేనా। హింసలనునెడబాపరా।
హంసవాహన। జనకయికనా। సంశయంబులదీర్చరా॥ఏల॥

౩. జ్ఞానహీనుడనగుచునేన। జ్ఞానములోబడియుంటిరా।
జ్ఞానమార్గమునెరుగ బంధ్మా। జ్ఞానమేదోజెల్పరా॥ ఏలర॥

౪. ఇష్టముతోశ్రీపూరుకంటి। కృష్ణ దేశికవర్యులా।
ఇష్టదైవమునుదలచిన । కష్టములునెడబాయురా॥ ఏలర॥

౫. వాసిగశ్రీశ్వేతపురని । వాసశేషచుపాలకా ।
వాసవార్చితపాదచన్న । కేశవగోపాలకా ॥ ఏలర॥

రాగం - దర్బారు - అటతాళం.

చక్కనిశ్రీరామచంద్రా।నా- దిక్కు-నీవెరాఘవేంద్ర।
అక్కడక్కడనేని । చక్కనినామము ।
మక్కువతోవిని।మొక్కుచుంటినిహరి ॥ చక్క॥

౧. చక్కనినీ తేజరార। నా- చిక్కులనెడబాపవేరా।
పక్కఁబొంచితేలు। చక్కనిపుడికాలు।
పిక్కఁగుట్టెనుబాధ। యెక్కువాయెనుబ్రోవు॥ చక్కని॥

౨. కన్నవారినివేడవన్న। నీ- కన్నానాకెవరున్నా। రన్నా।
నన్నివిధములానే। నిన్నేనమ్మియున్న।
యెన్నడెరుగనిబాధ। క్రన్ననబాపర॥ చక్కని॥

౩. ఇంతపంతమేలరారా। నీ- చెంతజేర్చిబ్రోవవేర।
నంతకంతకు నేనిన్। నెంతో వేడిసగావా।
ఎంతజాగేలశ్రీ। కాంతనేలినశౌరి॥ చక్కని॥

౪. నీగుణనడతలనెంచ। నే- నీరూపుజూపివర్ణించ।
ఆగమపూజితనలవి మొఘవినాకు।
వేగవృశ్చికద్రష్ట। విషనిర్విషముజేయుము॥ చక్కని॥

౫. వాసిగ శ్రీశ్వేతపుర। నీ- వాసశేషయుకవిపోష।
వాసవార్చితనేసి। వాడనంటినిగావు।
దాసజనపాలా। దశరథవరబాలా॥ చక్కని॥

రాగం - మధ్యమావతి - అటతాళం.

భిక్షమెత్తితినాదు। ర్భిక్షమునెడబాపి।
అక్షయమునునివ్వరా। రామయ్యా భిక్షా॥

౧. అక్షయకలాక్ష। అభిమానముంచినన్।
రక్షించరజగ - ద్రక్షదానవశిక్ష॥ భిక్షా॥

౨. ఏలాజాలముశ్రీ। లోలాబాలగో।
పాలసజ్జనలోలా। బాలుడబ్రోవర॥ భిక్షా॥

౩. పాపములనునెడ। బాపియునీదయ।
చూపరనామీద। అపదోద్ధారక॥ భిక్షా॥

౪. వాసిగ శ్వేతపు। రీశా శేషయపోష।
ధానురముగనిన్నే। బ్రస్తుతించెదహరి॥ భిక్షా॥

రాగం - ముఖారి - ఆదితాళం.

రామాననుబ్రోవు । పరంధామాననుగావు।
రామరామశ్రీ । రామాయనినే ।
నామదిలోనినే । వేమరువేడెద॥ రామాననుః॥

౧. కరుణతోదాసుల । మొరవినిబ్రోచెటి ।
బిరుదువహించిన దొరవనినమ్మితి॥ రామా॥

౨. అనుదినమునునా । మనమునదలచెద ।
ఘనముగనీవునా । మననినివినుశ్రీ॥ రామా॥

౩. యిమ్మహినినునే । నమ్మినవాడను ।
సమ్మతిగనునభ । యమ్మునిమ్మురఘు॥ రామా॥

౪. ఆసతోనీకునే । దోశిలొగ్గినని ।
దాసులపాలిటి । దైవశిఖామణి॥ రామా॥

౫. జాలమేలతంగి । రాలశ్లేషకవి ।
నేలేవరముఖను । చాలగనాసగిన॥ రామా॥

రాగం - జంఝూటి - అటతాళం.

ననుబ్రోవరారశ్రీకృష్ణా । నేనినునెరనమ్మితినీరజనయనా॥ ననుబ్రోవ॥

౧. అనుదినమునునా । మనమున వేడెద ।
కనికరముంచినా । మనవిగైకొనరా॥ నను॥

౨. గోపికమనోహరా । పాపనికృపజూడు ।
కోపమేలరబాల । గోపాలవేగ॥ నను॥

౩. గోపాంగనలకెల్ల । గొబ్బునబ్రోచిన ।
ఆపదోద్ధారకని । నాశ్రయించితిరా॥ నను॥

౪. ధరదాసపరిపాల । వరవేణుగోపాల ।
మొరవినిరావెల । అరమరలేల॥ నను॥

౫. పావనచరితనీ । శేవజేసెదగావు ।
గావకున్ననీ । కన్నదికెవ్వరు॥ నను॥

౬. నీకంటెనా కెవరు । నిజముగ లేరిందు ।
రాకుంటె విడువను । వైకుంఠవాస॥ నను॥
౭. స్థిరముగ శ్రీ । స్వేతపురమున నెలకొన్న ।
ధర శేషాయాఖ్యుని । మొరవిని వేగ॥ నను॥

రాగం - ఫరజు - ఆదితాళం.

దేవా నను బ్రోవరా । నీ శేవా జేసెదనను ।
గావరచిన్నికృష్ణ ॥ దేవా ॥

౧. నిత్యమునిన్నేనే । స్తోత్రము జేసెదా ।
చిత్యుడననకను । ప్రత్యక్షమై వేగ॥ దేవా॥
౨. ఆశతో నీకునై । దోసిలొగ్గితిని ।
వేసారిననునీవు । గాసిబెట్టకుహరి॥ దేవా॥
౩. చక్కనితండ్రినిన్ను । మక్కువతోడనేను ।
నిక్కమునమ్మియు । మ్రొక్కెదవేగమె॥ దేవా॥
౪. వాసిగతంగిరాల । శేషయకవినుత ।
భాసురముగవాస । యాసదీర్చువేగ॥ దేవా॥

రాగం-హిందుస్తానికాఫి - ఆదితాళం,

రామా నను బ్రోవ వేమిరా । రఘురామా ।
ప్రేమాతో నేనునీ । నీనామమునువదలా॥ రామా॥

౧. కరిరాజు మొరవిని । కరుణతో చక్రమంపి ।
సరగున మకరిని । శిరముద్ర్రుంచిన శౌరి ॥ రామా॥
౨. కాకాసురుడు నీదు । కాల్లను బ్రెముకగను ।
కాకామానివాని । గావాగలేదా హరి ॥ రామా॥
౩. నీమామతోడను । నీదాసజనులు ।
వేమరు వేడగ । ప్రేమతో బ్రోచిన శ్రీ॥ రామా॥
౪. అంజనిసుతునకు । రంజితముగపద ।
కంజములొసగిన । కనకాంబరధర ॥ రామా॥

౫. రక్షించెదవనినా। కుక్షిలోనమ్మితి ।
పక్షపాతమేల । పక్షివాహనశౌరి॥ రామా॥

౬. శ్రీశశ్రీతంగిరాల। శేషయకవియెడ ।
తోసములెన్నకు । దాశరథహరి॥ రామా॥

రాగం - హిందుస్థానికాఫి - ఆదితాళం.

మరువకవేమానసా । నిరతముశ్రీహరిచరణసేవ॥ మరు॥

౧. పాపకర్మములు పైబడకనునీ ।
పాపములనునెడ । బాపుహరిని॥ మరు॥

౨. సత్యముఃబూనియు । సత్యముమానియు ।
సత్యవేదాంతుల । నిత్యశేవ॥ మరు॥

౩. నిత్యముశ్రీహరి । నిజదాసులకును ।
భృత్యుడవైమన । బిసరుహాక్షు॥ మరు॥

౪. ఎందుకుయీభ్రమ । లిందుజెందెదవు ।
పొందుగశ్రీముచు । కుందవరదు॥ మరు॥

౫. దాతకృష్ణవ । ధూతశ్రీసద్గురు ।
ప్రీతితోజెల్పిన । ప్రియవాక్యము॥ మరు॥

౬. వాసిగశ్వేతవు । రీశతంగిరాల ।
శేషయవరదుని । చరణభక్తి॥ మరు।

రాగం - బిలహరి - చాపుతాళం.

రామానను బ్రోవరా । నీలమేఘశ్యామానను గావరా ।
రామరామశ్రీరామయనుచునె । వేమరును నేనీమముతోనీ ।
నామమధురామృరసంబును । ప్రేమతోమదిగ్రోలుచుంటిని॥ రామానను॥

౧. దీనునిమొరవినరా । రామయ్యనీదివ్యరూపముజూపరా ।
దీనజనులను బ్రోచెదవుయని । దిక్కునీవని వేడుకొంటిని ।
గానలోలకృపానిధేసు । జ్ఞానగశుకగరుడవాహన॥ రామా॥

౨. పలుమారునిను వేడగ శ్రీరఘురామా । పలుకాకున్నావేమిరా ।
అలుకలేలరకులుకు గానోక । పలుకుపలికినాముందునిలచియు।
కలుషములనేడబాపి బ్రోవుము।కనక చేలకు చేలపాలన॥రామా॥

౩. గతినీవేయనియుంటిరా కరివరదానే । మతిహీనుడనంటిరా ।
హితవుతో సద్గతియుజూపర । నితరులను నేవేడజాలర ।
పతితపావననామనేనీ । పాలబడినబాలుడను శ్రీ॥ రామా॥

౪. ధర శ్వేతపురపాలకా కరుణాత్మక । వర శ్రీ చెన్నకేశవా
స్థిరముగనుమదితంగిరాల । శేషకవి ప్రార్థింపభక్తుని ।
సరగునను బ్రోచుటకునీమది । కరుగవేమిరకంజలోచన॥ రామా॥

రాగం - భైరవి - రూపకతాళం.

కరుణించర । కరుణానిధే । నెరనమ్మిన । వరభక్తుడ॥ కరు॥
అరమరయిక నెలనునా । మొరవినినీదరిజేర్చుము ॥ కరు॥

౧. సుందరాంగవాసార్చిత । మందరగిరిధరముకుంద ।
నందునినందననామొర । వెందుకువినవిందిరవర॥ కరు॥

౨. మధుసూదననీనామము । మరువనునిటుదయచేయుము ।
విధుసమవదన ప్రకాశ । సదమలమృదుపదసత్తము॥ కరు॥

౩. ధర శ్వేతపురనివాసక । శరణాగతజనరక్షక ।
ధర శేషయకవిపాలక । హరివంశాంబుధిశశాంక॥ కరు॥

రాగం - మోహన - అటతాళం.

రావయ్యా శ్రీరామచంద్రా । నన్నుగావవయ్యా రాఘవేంద్ర॥ శ్రీవరనన్నునీ ।
సేవకునిగజూడుపావనచరితనీ । పదము లెనమ్మితి॥ రావయ్యా॥

౧. అందముగనునీ । విందురారగో ।
విందముకుందనె । వందనమొనరింతు॥ రావయ్యా॥

౨. ఘట్టిగనేనునీ । పట్టుజేరితినింక ।
రట్టుజేయక । జేపట్టిరక్షించుము॥ రావయ్యా॥

౩. జాలమేలరనింక పాలకడలిశయన ।
బాలుడనేనుగో । పాలనమ్మితిచాల॥ రావయ్యా॥

౪. శ్రీశతంగిరాల । శేషయకవిపాల ।
గాసిబెట్టుట మేల । కనకాంబరచేల॥ రావయ్యా॥

రాగం - సురట - ఆదితాళం.

యెరుగనివాడనురా । నీగుణములు యెరుగనివాడనురా॥

౧. యెరుగనివాడను । నిరతముగనునీ ।
చరణకమలభక్తి । మరువకుండెడుగతి॥ యెరు॥

౨. పరిపరివిధముల । మొరలిడుచుండిన ।
కరివరదాయక । కరుణించెదవని॥ యెరు॥

౩. దంతివరదనీ । చింతనజేయుచు ।
వంతుకెక్కుటకు । అంతరంగభక్తి॥ యెరు॥

౪. చక్కనిమోమును । సరగునగనుటకై ।
పక్కజేరుటకు చక్కనిమార్గము॥ యెరు॥

౫. మధుసూదననా । మదిలోపలనీ ।
పదయుగములపై । భక్తినిలుపుటకు॥ యెరు॥

౬. దోషరహితనల । శేషయకవినుత ।
శేషశయనవి । దోషములనమది॥ యెరు॥

రాగం - హిందుస్తానిభైరవి - ఆదితాళం.

రామపావననామ । రఘుకులసోమ । ప్రేమనునేలుమా॥

౧. రామశ్రీపరంధామసద్గుణ । స్తోమమోక్షప్రదాయక ।
పామరత్వముబాపుటకుయింత । తామసంబికనేలరశ్రీ॥ రామ॥

౨. రామనినునెరనమ్మియుంటిని । వేమరునుమదివేడుకొంటిని।
కామితార్థములియ్యుమంటిని । గాచిననురక్షింపుమంటిని ॥ రామ॥

౩. వాసవార్చితపాదరజితగి। రీశనుతననుగావుమామొగి।
దాసజనులకుదారినీవని। నాశజెందితిశ్రీశజగదధి॥ రామ ॥

౪. చాలగానినునమ్మినాడర। బాలుడనుదయజూచిబ్రోవర।
కాలహరణముజేసితేముక । తాళజాలనివేళను ॥ రామ॥

౫. శ్రీరమేశతంగిరాల । శేషయాఖ్యుడు జేయు సేవల ।
గౌరిసీదరి జేర్చి వరముల। పార మొసగుము రాని వేళ శ్రీ॥ రామ॥

రాగం - హిందూస్థానికాఫి - ఆదితాళం.

హరియిందు వేగరారా। మొరవిని బ్రోవర ।
నరమర సేయకుర। నెరనమ్మినానురా॥ హరి॥

౧. కరుణతో ప్రహ్లాదుని । గాచితివనివిని ।
సరగుననిన్నే మదిని। శరణని వేడితి ॥ హరి॥
౨. అరమరింకేలనురా। యఖిలలోకాధారా ।
స్థిరముగ నీదుపద। చరణముల్ నిల్పితెద। హరి॥
౩. వరయిష్టయోగానంద। నరశింహా నేనీభక్త ।
పరుడను గానకాతో। బలుకనుపంతమేల ॥ హరి॥
౪. పరగ శ్రీచోడయ । పాలెమునందున ।
కరమరదు గాలక్ష్మి। కాంతతో గూడిన ॥ హరి॥
౫. పోషితామరస్వేతా । పురవరతంగిరాల ।
శేషయాఖ్యుని సేవ। జేకొనుమమాయన్నా॥ హరి॥

రాగం - సురట - అటతాళము.

రాముని మరువకవే । ఓమనస శ్రీ। రాముని మరువకవే॥

రాముని మరువకు । పామరుల జేరకు। నీమది భద్రాద్రి। నిలయుండగు సీతా॥

౧. పాపవ్యసనములకులో । బడిచెడి మోహా ।
కూపములో బడకే। వేపారములువేల ।
వేయి వేలధనమేల। ఆపదలను నెడ। బాపేటి జగదభి॥ రాముని॥
౨. నిరతము సద్గురునీ । చరణసేవ । మరువక జేయుచును ।
కరుణవడసి యనీవు। కడతేరు మార్గము ।
సరగున గనుగొను। సమయమిదె రఘు॥ రాముని ॥
౩. సరగున మహనీయుల। సద్గోష్ఠిలో చేరి కోరికలలర ।
విరివిగాయానంద । వాక్యములనువిని ।
వారిదప్పక కడ । తేర వేదశరధ॥ రాముని ॥

౪. పట్టువాదములేలనో । వెఱ్ఱిమనసా ।
ఘట్టిగా గురుపాదము। బట్టిగురుమండలిలో।
గొట్టినభేరిని । గుట్టుదెలసుకొనవే। గురిచిల్చి పట్టాభి॥ రాము॥
౫. నరజన్మమందుననే। నరహరిని । పరికించిగనవలెనే।
దొరుకు టేజన్మము । దుస్తరమేమనసా ।
అరసిగనుగొనవె । అతివేగనయోధ్య॥ రాముని॥
౬. స్థిరముగధరశ్రీశ్వేత । పురమందున ।
వరచన్నకేశవుని । చేరితంగిరాల ।
శేషయకవిహృదయమే। శ్వరునిదలచవెనితర। స్మరణేలకోదండ॥రా॥

రాగం - జంఝూటి - ఆదితాళం.

రారరాఘవమొరవిని । వేగరారరాఘవ ।
యేరా - ధీర - నేరా - మెన్నకవేగరారా॥

౧. నేరమూనను బ్రోవనీకు । భారమా గౌరీశమిత్రా।
సారసలోచననిన్నే । చాలనమ్మియుంటి ॥ వేగరార ॥
౨. కరిప్రహ్లాదులగాచినట్టి। బిరుదునీకేయనివింటి ।
సరగునను బ్రోవుమంటి । సేవకుడనంటి ॥ వేగరార ॥
౩. వింటినినీమహిమనేనా । రింటిలోనజిక్కియుంటి ।
కంటకమికమానుమంటి। కరుణజూడమంటి॥ వేగ॥
౪. చలగుచుధరతంగిరాల। శేషకవిపరిపాల ।
పలుమారునినువేడజాల। బృందావనలోల॥ వేగ॥

రాగం - బిలహరి - రూపకం.

వీరరాఘవ వేగమేనా। వెతలుమాన్పవిదేలరా ।
వారివీరినివేడజాల । రారామాధవా॥ వీర॥

౧. కాలునిభయమూలదీర్చి । గావనీవెనంటిరా ।
నీలవర్ణనీముద్దుమోము । నెలమితోనికజూపరా॥ వీర॥
౨. కరివరుద్రౌపదిహల్యను । గాచినబిరుదేదిరా ।
తరుణమిదేబ్రోవరదే । దశరథాత్మజా॥ వీర॥

౩. పశుపతినుతవేసునీ । భజనమరువజాలరా ।
దోసిలొగ్గివేడిననా । గాసిమాన్పవేమిరా ॥ వీర॥

౪. పలుమరునిను వేడజాల । బాలునిదయతోడర ।
కాలహరణమేలారారా। గానలోలాజాలమేలా ॥ వీర॥

౫. దోషరహితతంగిరాల । శేషయాఖ్యపాలకా ।
శేషశయనప్రోవరసేని । శేవజేయుచుంటిరా ॥ వీర॥

రాగం - హిందూస్థానితోడి - అటతాళం.

రామాప్రోవరా। రఘుకులసోమగావరా। శరణంటినిశ్రీరా॥ రామ॥

౧. వీమానందురా । నీమహిమనెరుగనివాడరా । నీరజనేత్ర॥ రామ॥
౨. వేమారువేడితిరా। తామసమేలరా। కోనులాంగనా। కోరికదీర్చరా॥
౩. వేయువిధంబులా। వేడగజాలరా। దయజూడవేమిరా।
దనుజసంహర్తరా ॥ రామా॥
౪. కోపముయేలరా । కోరినవాడరా ।
జూపునీముద్దుమోము । జూడనెగ్గోరినార॥ రామా॥
౫. సామగానలోలా । సరగునప్రోవనేల ।
ప్రేమజూపరా । పరమపురుషా॥ రామా॥
౬. శ్రీశతంగిరాల । శేషయకవిపాలా ।
భాసురస్వేతాపూర । వాసదాసపోష॥ రామా॥

రాగం - ధన్యాసి - ఆదితాళం,

రామునిదలచనివారికి యమబాధరయమునగలుగునుఓరన్నా
ప్రేమతోశ్రీహరినామమునుడివిన । వారియరయమబాధలోరన్నా॥రా॥

౧. గురునిగురునిగుర్తెరక్రమునుపె । గురునిగురునిగుర్తెరగవలెక ।
ఆరుమతంబులదెలియకమునుపేహరిగురుధ్యానముజేయరోరన్నా॥రా॥
౨. మాయలుమంత్రములెంత్రతంత్రముల్ । మదిలోవలచకురోరన్నా ।
మాయసఖాప్తులత్ముద్రవిద్యలక । మరచుటమంచిదిరోరన్నా॥ రామ॥
౩. పట్టగరానిదిపట్టితెమరలా । గుట్టుమేమియులేనిది ।
పట్టదుపుట్టదుకొట్టదుగిట్టదు । యిట్టిభావమికనెరుగరోరన్నా॥ రామ॥

౪. మూడువేర్లనూగలశినచోటగురు । మా ర్తుగనవలెరోరన్నా ।
తడబడకనుసహస్రారమందునున్న । తల్లిగనవలెరోరన్నా॥ రాముని॥
౫. దాతకృష్ణవధూతశ్రీసద్గురూ । నీతిజెప్పినజ్ఞానమన్నా ।
పాతకములనెడబాపిహరిమెసం । ప్రీతితో మోక్షనొసగురోరన్నా॥
౬. కాశియాదిగాగల్గుయాత్రలు । జేసితిరిగినాఫలమేమన్నా।
వాసిగ శ్వేతపురీశతంగిరాల । శేషయవాక్యమిస్థిరమోరన్నా॥ రాము॥

రాములవారిపూజ.

రాగం - ఖరజు - ఆదితాళం.

పూజాజేతామురారే । ఓ పుణ్యాత్ములారమల్లె ।
పూలాతో శ్రీహరికి॥ పూజా॥

౧. అందముగనుమన । మందరమునుగో ।
విందునిడెందమున । నందమునొందనేడు ॥ పూజా॥
౨. తేజరిల్లెకిగజ । రాజవరదునకు ।
రోజాచామంతివిర । జాజీసంపెంగపూల ॥ పూజా॥
3. నీలవర్ణునిమెడ । మేలైనబొడ్డుమల్లె ।
పూలాహారాముువేశి । వాలాలాడగనేడు ॥ పూజా॥
౪. వాసిగతంగిరాల । శేషయకవిహృద ।
యేశునిపాదములకు । కేశవనామములతో ॥ పూజా॥

—(*మంగళహారతులు.*)—

రాగం - ఖరజు - ఆదితాళం.

హారతులివ్వారారె । ఓ యలివేణులారశ్రీ।హరికినిమంగళం॥హార॥

౧. కూరిమితోవన । కువలయనేత్రాని ।
కోరిభజించుచు। కొనియాడుచూనుజయ ॥ హారతు॥
౨. యెల్లమురంజిల్ల । నల్లానయ్యమెడ ।
మల్లెపూలదండ । కొల్లాగవేసిజయ ॥ మంగళం॥
3. రంగుగమదిను । ప్పొంగగమనసుచే ।
లంగగహరికిని । బంగారుపళ్లెమూాల ॥ హారతు॥

౮. భాసురముగనల । శేషయువినుతుడౌ ।
వాసీగశ్వేతపు । రీశునకుకర్పూర ॥ హారతు॥

రాగం - సురట - అటతాళం.

మంగళంమంగళం । మాధవనీకు ॥ మం॥
మంగళకరమగు। మహనీయగుణతేజ। రంగగుదశరధరాజకుమారా
బంగారుతండ్రినీ । భక్తుడనంటినీ ।
శృంగారమగుమోముజూపర శ్రీరామా ॥ మంగళం॥

౧. ఘనమగుకౌసల్య । గర్భమందునబుట్టి ।
మునివాక్యములవీని । ముదముతోనీవు ।
చనుదెంచితాటకినీ । సంహరించియుయాగ ।
మునుగాచినట్టిశ్రీ । ముద్దులశ్రీరామా ॥ మంగళం ॥

౨. కరముచేహరివిల్లు । విరచిశ్రీజానకినీ ।
పరిణాయమొందిన । బలుడవునీకా ।
పరశురామునిభంగ । పరచినుస్థిరముగ ।
కరుణాతోసుజనుల । గాచినశ్రీరామా ॥ మంగ ॥

౩. బెదరకక్కైకదశ । రధునితోరాముని ।
పదునాల్గేండ్లడవికి । బంపేటివరమనగా ।
మెదలకసీతాసౌ । మిత్రులగ్గకొని ।
మదిచేదరాకడివికి కదలినశ్రీరామా ॥ మంగ॥

౪. చాటుననిలచియు । సంధించిబాణముల్ ।
ధాటిగావాలినిధరణిపైగూల్చి । మేటియాకపివరుల ।
తోటిచనుదెంచ్చియు । నీటిపైవారధినిల్పినశ్రీరామా॥ మంగ॥

౫. పాటిల్లుయాలంక । పురమందుజొచ్చియు।
కోటిగాతుసులానిగోటమీటియూ। సూటిగరావణునీ।
శిరములగూల్చియు । నీటగలపినబల్ నిపుణుడౌశ్రీరామా॥ మంగ॥

౭. అంగదసుగ్రీవ । హనుమంతాదులుబల్చె ।
లంగుచుగొలువమునిపుంగవుల్ వేడ । చెంగటజానకిని।
జేర్చుకయోధ్యకు । ప్పొంగుచుజేరినభూపాలా శ్రీరామా॥ మంగ॥

౮. చెలగుచుభరతంగి । రాలశేషయకపిపాలభక్తనుకూల ।
పాపసంహారా। మేలుకర్పూరహార । తూలనాసగదవేగ।
కోలాహలముగాగ్రై । కొనుమికశ్రీరామా॥ మంగళం॥

శ్రీ హ రి ధ్యా న - కీ ర్త న లు.

స ం పూ ర్ణ ం.

శ్రీశివధ్యాన కీర్తనలు.

రాగం - జంఝూటి - ఆదితాళం.

యీశ్వరా సర్వేశ్వరా జగ । ధీశ్వరా మహేశ్వరా ।
శ్రీశ్వేతాపురివరయగ । స్త్రీశ్వరా పరమేశ్వరా॥ యీశ్వరా॥

౧. ఫాలలోచనుడసకల । పాపసముదాయక ।
కాలాహరణమేలనేని । పాలాబడినవాడరా॥ యీశ్వరా॥

౨. బాగుగనీమృదుపద । యుగముల నెరనమ్మితి ।
నాగచర్మాంబరధర । జాగేలశివశంకరా॥ యీశ్వరా॥

౩. శంగుగనామదినిను । ప్పొంగుచునినువేడెద ।
గంగాజటాజూటాధరనీ । చెంగాటననుజేర్చరా॥ యీశ్వరా॥

౪. అందముతోడనీకునై । వందనముజేసెద ।
యిందురావదేరత్రిపురా । సుందరీమనోహరా॥ యీశ్వరా॥

౫. వాసిగానుతంగిరాల । శేషకవిపోషకా ।
భాసురముగస్వేతాపురనీ । వాసదాసపోషకా॥ యీశ్వరా॥

రాగం - ఫరజు - ఆదితాళం.

శంకరననుబ్రోవర । ఓపంకజలోచన । సంకటములబాపి॥ శంక॥

౧. మక్కువతోడనిన్నె । నిక్కముదలచెద ।
చక్కనిగౌరీశ । గ్రక్కునరారాశివ॥ శంకర॥

౨. రక్షించెదైవమనా । కుక్షిలోనమ్మితిని ।
అక్షయకటాక్ష । మతిశీఘ్రముగనెంచి॥ శంకర॥

౩. నందివాహనా । వందనములనీవు ।
పొందుగగైకొన । యిందురావేలశివ॥ శంకర॥

౪. ధరణిలోచిన్నాయ । పురమునవెలకొన్న ।
కరుణతోసిద్ధేశ । గావుముమహేశ॥ శంకర॥

౫. వాసిగస్వేతాపుర । వాసుడవౌలగ ।
శైవశేషయకవి । పోషాత్రిపురహర॥ శంకర॥

రాగం - కమాచి - ఆదితాళం.

హరా। నామొరవినరా । కైలాసవాసా హరా।
గౌరీశానన్నుకరుణతోగావర॥ హరా॥

౧. ధరణినిదాసుల । దనరగనేలెడి ।
బిరుదునీదయని । మొరలిడుచుంటిని॥ హరా॥

౨. ఏమియునెరుగని । పామరుడనునాపై ।
తామసమేలర । ప్రేమతోబ్రోవర॥ హరా॥

౩. నిరాధారుడ । నినునెరనమ్మితి ।
మొరాలకించర । బిరాననీవేళ॥ హరా॥

౪. కరుణతోచావలి । పురమున వెలశిన ।
వరవాలేశ్వర । వరములొసంగర॥ హరా॥

౫. యీశ శ్రీస్వేతపు । రీశుడవౌయగ ।
స్త్యేశ్వరతంగిరాల । శేషయపోషక॥ హరా॥

రాగం - ముఖారి - ఆదితాళం.

శంకరపురహర । శరణుజేసెదనురి ।
సంకటముబాపర । సమయమిదేర శివ॥ శంకర॥

౧. నిరతమూనీపద నీరజములనెడ ।
మరువజాలర । మదనగర్వహరణా॥ శంకర॥

౨. అనుదినమికనునా । మనమున వేడెదను ।
యినశశినయనా । మనవినివినుశివ॥ శంకర॥

౩. చోడేశ్వరగౌరి । తోడనుగూడికొని ।
చోడయపాలెమందు । జోకతోడుతనుండు॥ శంకర॥

౪. శేషభూషణవర । శ్వేతపురవిహారా ।
పోషితతంగిరాల । శేషయభక్తవరద॥ శంకర॥

రాగం - కరహరప్రియ - అటతాళం.

ఏలరానను బ్రోవనికజా । గెలరాము క్తేశ్వరా।
ఫాలలోచనరారనేనీ । పాలబడినవాడరా॥ ఏలరా॥

౧. పలువిధంబులనిన్నె నామది । బ్రస్తుతించుచునుంటిరా ।
కలుషములనెడబాపిబ్రోవర । గరళకంఠపరాత్పరా॥ ఏలరా॥

౨. గౌరినాథానాదుపైని । కరుణజూపవదేలరా ।
శరణుజేసెదరారశ్రీశివ । శంకరాత్రినేత్రకా॥ ఏలరా॥

౩. గంగాజటాజూటధరనీ । చెంగటనునను జేర్చరా ।
రంగగూనీనామమెన్నుచు । పొంగుచునుస్మరియించెదా॥ ఏలరా॥

౪. కోపమేలరనీదుమోము । జూపరామహేశ్వరా ।
పాపసంహర్వరరారవెల్ల । టూరుశ్రీఅగస్త్యేశ్వరా॥ ఏలరా॥

౫. మేలుహరుడవుయనుచునిన్నె । చాలనమ్మియుంటిరా ।
చలగుచునుధరతంగిరాలా । శేషయాఖ్యునుతేశ్వరా॥ ఏలరా॥

శ్రీ శి వ ధ్యా న - కీ ర్త న లు.

స ం పూ ర్ణ ం.

శ్రీఆంజనేయధ్యాన కీర్తనలు.

రాగం - హిందూస్థాని కాఫి - చాపుతాళం.

సుందరఆంజనేయ వందనమువందనము ।
సందియమేలగో । విందుని పాదార్చిత॥సుందర॥

౧. నీవనినేనమ్మితి । భావములోసదా ।
శేవలుగైకొని । గావరవేగమి॥ సుందర॥

౨. మనమునసీవునా । ధనమనినమ్మితి ।
వనచరోత్తమూలలో । ఘనమువహించిన॥ సుందర॥

౩. లంకకేతించిసుర । కింకరులనుద్రుంచి ।
సంకటమాన్పసీత । సరసకుచేరిన॥ సుందర॥

౪. ముదమొదవగనా । హృదయమునందున ।
పదయుగముల శేవ । వదలక జేసెద॥ సుందర॥

౫. విరివిగకొండపల్లి । గిరిపైనెలకొన్న ।
వరఆంజనేయవేగ । వరములనొసగర॥ సుందర॥

౬. వాసిగస్వేతాపురీ । వాసుడవగుచును ।
[illegible]ల । శేషయాఖ్యునిబ్రోచె॥ సుందర॥

రాగం - హిందుస్థానికాఫి - చాపు.

వీరాంజనేయనిన్ను। వేడెదనన్నుబ్రోవు ।
శ్రీరాముపాదార్చిత । శ్రితజనపోషక ॥ వీరాంజ॥

౧. బాగుగరామునకు । సాగిలిమ్రొక్కియు ।
వేగమెలంకకు । నేగినమహాబల ॥ వీరాంజ ॥

౨. రామునిలక్ష్మణుని । నీమములన్నియు ।
వేసురుజానకికి । ప్రేమతోదెల్పిన ॥ వీరాం ॥

౩. సురరిపులుజెదర । దిరుగుచులంకలో ।
బోరిగొనిరాక్షసుల । ధరగూలనేసిన ॥ వీరాం॥

౪. అరమరలేకలంకా । పురమునుగాల్చియు ।
సరగునశ్రీరాముని । సన్నిధిజేరిన ॥ వీరాంజ ॥

రాగం - మధ్యమావతి - అటతాళం.

రారావేగ । శ్రీరామదూతా । రారావేగ । రారారాముని చెంత
చేరిగొలచుచునున్న। ధీరమహాబలాదీనుడానుబ్రోవ॥ రారా॥

౧. పాటిల్లశ్రీహరి । పాదసేవకుడవై ।
మేటిలంకాపురి । సీటగలిపినధీర ॥ రారా॥

౨. కోటికిమించిన। మేటిరాక్షసులను ।
గోటమీటిధర । గూలనేసినసూరా ॥ రారా॥

౩. మోదమగానీముద్దు । మోముజూపరవేగ ।
వాదమేలరదేవా । వనచరోత్తమగావా ॥ రారా ॥

౪. ధరశ్రీమల్లవల్లి । పురపరిపాలక ।
వరవీరాంజనేయా । వరములనొసగర ॥ రారా ॥

౫. కోపమేలరవాయు । కోమరనీనిజ ।
రూపముజూపర । కూపనీవేళకా ॥ రారా ॥

౬. బాలుడనునేనీ । పాలబడితిని రావ ।
దేలరాఘరతంగి । రాలశేషయువినుత ॥ రారా॥

రాగం - కరహరప్రియ - అటతాళం.

వాయుసుతా రారనేనీ । వాదనంటిని గావరా ।
వేయువిధముల వేడజాలర । వేగననుకరుణించరా ॥ వాయు॥

౧. యిందురమ్మని వేడనీమది । సందియంబూలేలరా ।
అందమగు శ్రీరాముపాదర । విందసేవపరాక్రమా ॥ వాయు॥

౨. రాముకార్యధురంధరానీ । రాకకెదురుజూచెద ।
రాముని శెలవందీ వేగ । రారమొరయాలకించర ॥ వాయు ॥

౩. దీక్షబూననేగి సంజీవి । దెచ్చి శ్రీరాముకిచ్చియూ ।
తత్క్షణంబునలక్ష్మణునిసం । రక్షణంబుజేసితౌ ॥ వాయు ॥

౪. మేటిదనుజుల నెల్లబట్టినీ । గోటమీటి వేసితౌ ।
కోటిరిపులను గొట్టిధరనూ । గూలనేసినవాడవౌ ॥ వాయు॥

౫. స్థిరముగను శ్రీశ్వేతపురమున । కరుణతో వెలశితివౌ ।
పరమభక్తపిరాలజనేయనీ । భజనజేయుచుంటిరా॥ వాయు॥

౬. బాలమేలారారతంగి । రాలశేషయపాలకా ।
బాలనమ్మియున్న నేపసి । బాలుడనుకరుణించరా ॥ వాయు॥

శ్రీ ఆంజనేయ ధ్యాన - కీర్తనలు.

సంపూర్ణం.

పరదేవిధ్యాన కీర్తనలు.

రాగం - దర్బారు - అటతాళం

అంబానను బ్రోవవే । చక్కని శారదాంబా నను గావవె ।
అంబా ఓకనకదు । దుర్గాంబ త్రిపురాంబజగ ।
దంబా వినవే నను మో । దంబుతో వేడెద ॥ అం॥

౧ ఓంకారి హ్రీంకారి । క్లీంకారి శ్రీశివ ।
శంకరి వేగనా । శంక మాన్పవె తల్లి ॥ అంబా॥

౨. మక్కువతో నేనీ । చక్కని పాదములె ।
దిక్కని వేడిన । దివ్యస్వరూపిణి ॥ అంబా॥

౩. వేడుకతో విజయ । వాడ శ్రీగిరిస్థైని ।
వాడిమీరగ భక్త । పాలన జేయుచు ॥ అంబా॥

౪. వాసిగ శ్వేతపు । రీశుని రాణివై ।
భాసురముగ భక్త పరు శేషకవి నేలు ॥ అంబా ॥

రాగం - ముఖారి - ఆదితాళం.

దేవీనను బ్రోవ । పర - దేవిజాగేలా । దేవిదేవినా ।
భావములో పల । నీవని నమ్మెద । శేవలు గైకొని ॥ దేవినను॥.

౧. మరువక నిను నే । నిరతము గొలచెద ।
కరుణతో నీవు నా । మొరవిని వేగమె ॥ దేవి॥

౨. దాసుని మదిలో । ఆశలు దీర్చుచు ।
వాసికి నెక్కిన । వరకామేశ్వరి ॥ దేవి ॥

౩. పంతమేల నే । నెంతని వేడుదు ।
చింతదీర్చి సీ । చెంతను జేర్చవె ॥ దేవి॥

౪. శ్వేతపురంబున । ప్రీతితో వెలశియు ।
ఖ్యాతికెనెక్కిన । పాతకనాశని ॥ దేవి॥

౫. భాసురముగనల । శేషయకవినుతే ।
దోసములెంచకె । దాసులయెడలను ॥ దేవీ॥

రాగం - దర్బారు - అటతాళం.

హరిహృదయేశ్వరి రావె । నా - మొరవిని వేగ బ్రోవవె ।
హరిహృదయేశ్వరియఖిలలోకధారి । శరధివరసుకుమారి ।
చంద్రసహోదరి ॥ హరి ॥

౧. వరలక్ష్మీనీనిజరూపు । నా - కరువుదీరగకండ్లజూపు ।
పరులవేడకనీదుప్రాపు । బడయజేరితినీదుదాపు ।
దురితసముదాయములబాపు । కోరికలన్నిటియేపుమాపు॥ హరి॥

౨. లేమూలనెడబాపజేసి । నా - నోముసఫలమౌనటులజూచి ।
కామితార్థప్రదాయినివైనావె । గాచిననురక్షించుమేటివై ।
నీమహాత్మ్యమునెంచిపొగడగ । నెవరితరమిద్ధరణియందున ॥ హరి॥

౩. ధనలక్ష్మిని నే నమ్మియుంటి । నా - మనమునవేడుకొనుచుంటి।
కనికరముమదిబూని నాపై । కపటమునకుగావుప్రాపై ।
ఘనముగనుమత్సేవలను గై । కొనుముభక్తవత్సలునకింపై ॥ హరి ॥

౪. బాలునిదయజూడమంటి । నీ - పాలబడినవాడనంటి ।
జాలమికసేయకుముతంగి । రాలశేషయజేయునీకృతి ।
పాలనముజేసేటిమేటివి । పాలకడలిగారాముపట్టివి ॥ హరి ॥

రాగం - దర్బారు - అటతాళం.

త్రిపురాసుందరియిందురావె । నా-నేపములెన్నకనుబ్రోవావే ॥

౧. చపలచిత్తుడనాశికృష్ణబుడకుపితుడ ।
యపరాధిననినాపై । నరమరశేయక ॥ త్రిపురా॥

౨. నందివాహనుచెంతజేరి । బ్రహ్మానందామొందుచునుండుతరి।
సుందరేశ్వరినీదు। యందామౌచరణార ।
విందాములకునునే । వందానమిడెదను ॥ త్రిపురా॥

౩. పామరుడనబోకుమంటి । నీ - నామమా మెదలచూచుసుంటి ।
యేమందుభువిలోన । నీమహిమలుగన ।
సామాన్యులకునేల్ల । శక్యమవున యెతల్లి ॥ త్రిపురా॥

౪. శరణనివేడితినమ్మి । నీ - శరణజేసెదమదినమ్మి ।
కరుణజూచిబ్రోవు । కాత్యాయనిగౌరి ।
హరురాణిశాద్వారి । శంకరిశ్రీబాలా ॥ త్రిపురా ॥

౫. ధరబోడాయపాలెమందు । శ్రీహరుచెంతగలవానివిందు ।
కరుణహృదయసక । లాప్తజనములనుబ్రోచె ।
వరచోడేశ్వరినాకు । వరమూలాసగవేతల్లి॥ త్రిపురా॥

౬. దోసిలొగ్గివేడినాను । నా - దోసములనుబాపుమికను ।
గాసిమాన్పవేగ । ఘనముగశేషగవి ।
నాసదీర్ప వెవేగ । యఖిలలోకేశ్వరి ॥ త్రిపురా॥

రాగం - భైరవి - రూపకం.

కరుణించవెకామేశ్వరి । నెరనమ్మితినను బ్రోవవె ।
పరమశ్లేశ్వరు ప్రియసతి । వరమివ్వవెపరమేశ్వరి ॥ కరు॥

౧. ఓంకారిశ్రీప్రణవేశ్వరి । ఐంకారిశ్రీసరస్వతి ।
క్లీంకారిత్రిజగన్మోహిని । హ్రీంకారిశ్రీబగళేశ్వరి ॥ కరు॥

౨. మకూరవతోసాకీధర । దీకూరనీవెయనివేడితి ।
చికూరలనునెడబాపిని । చెంతజేర్చుశరణంటిని ॥ కరు॥

౩. త్రిపురేశ్వరిజపతపములు । వుపమెరుగనియపరాధిని ।
నెపమెన్నకకృపజూడవె । యిపుడెనాయెదగోల్చెద ॥ కరు॥

౪. వరశ్రీశ్వేతపురపాలిని । ధరశేషయకవిపోషణి ।
అరమరయికనేలనెబ్రోవ । హరిసోదరిఅంబుజాక్షి ॥ కరు॥

రాగం - పంతువరాళి - అట తాళం.

త్రిపురాసుందరియిందురావె । తల్లిత్రిపురాసుందరియిందురావె ॥ త్రి॥

౧. త్రిపురాసుందరీనానెపమూలనెంచక । కృపయుంచిబ్రోవవేగరావె॥

౨. ఓంకారి|హ్రీంకారి క్లీంకారి|శ్రీశివ|శంకారినీవునిటు రావెయంబా॥

౩. మక్కువతోడనేనీ । చక్కనిపాదములె|దిక్కనినమ్మియుంటిరావె॥

౪. శంకరీనిత్యపస్పుకుంకుమాలంకారి । శంకుచక్రధరీరావె । జనని॥

౫. వరఅగస్త్యేశ్వరుని|సరసానునిలచిగొలచె ।
శరచాపకరధారిరావె । యంబ॥ త్రిపురా॥

౬. వాసిగాశ్వేతపుర । వాసూఢౌతంగిరాల ।
శేషాయాఖ్యనుతేరావె । యంబ॥ త్రిపురా॥

రాగం - మధ్యమావతి - అటతాళం

రావేరావె । శ్రీరామసోదరి ॥ రావేరావె॥

౧. రావెశివునికొమ్మ । రావెముద్దులగుమ్మ ।
రావేమమ్మేలవె । రాజరాజేశ్వరి ॥ రావె॥

౨. శరణనివేడితి । శ్రీహరుప్రియమనోహరి ।
వరములనొసగవె । వరగౌరిమాతల్లి ॥ రావె॥

౩. చిన్మయరూపిణి। చిదానందాత్మని ।
చిత్కళచూపవె । స్థిరముగగొలచెద ॥ రావె ॥

౪. పలుమారునిన్నునె । ప్రస్తుతించుచునుంటి ।
కలుషాములెడబాపు । ఘనత్రిపురసుందరి ॥ రావె॥

౫. పల్లవపాణినీయుల్లమలరగబోడ్డు ।
మల్లెమొల్లలపూజ । కొల్లగాజేసెద ॥ రావె॥

౬. పంకజనేత్రిశ్రీ । శంఖుచక్రధర ।
శంకరివేగనా । సంకటములబాపు ॥ రావె ॥

౭. కుంకుమలంకారి । కులమార్గపేతుణి ।
పొంకముతోతనదు । పొడచూపవెజనని ॥ రావె॥

౮. కోరినీకెశుక్రవారమందునపూజ ।
కూరిమితోజేతు । కువలయనేత్రి ॥ రావె ॥

౯. గరళకంఠని చెంత । మురియుచు నిలచిన ।
పరదేవిని న్నెమది । భజయింపుచుంటిని ॥ రావె ॥

౧౦. స్థిరముగ శ్రీశ్వేత । పురమందు నెలకొన్న ।
వరఅగస్త్యేశ్వరుని । వల్లభె శ్రీలలితె ॥ రావే ॥

౧౧. జాలమేలతంగి । రాల శేషయకవి ।
పాలన జేసెటి । ఫాలలోచను రాణి ॥ రావె ॥

రాగం - శుద్ధవరాళి - ఆదితాళము.

అంబానీవుయిందు రావె జగ । దాంబానీవుయిందు రావె ॥

అంబా శ్రీకాళికాంబా నిన్ను నను మో । దంబుతో గాలచెదను రావే ॥
జగదాంబా నీవునిందు రావే ॥ అంబా ॥

౧. శ్రాం శ్రీం శ్రూం శ్రై శ్రౌం శ్రః । సర్వేశ్వరి శ్రీం శ్రీమహాలక్ష్మీ రావె ॥

౨. భ్రాం భ్రీం భ్రూం భ్రై భ్రౌం భ్రః ।
బ్రాహ్మీ భ్రీం డీం భద్రకాళి రావె ॥ జననీ ॥ అం ॥

౩. హ్రాం హ్రీం హ్రూం ఫట్ । ఘోర బ్రాహ్మ శిక్రూర ।
గ్రహముల చెండుచును రావె ॥ జననీ ॥ అం ॥

౪. ప్రేమతో నీవునాదు । లేమిడి నెడబాపి ।
హేమవిద్యలనొసగ రావె ॥ జననీ ॥ అం ॥

౫. వాసిగ శ్వేతపు । రీశ శ్రితంగిరాల ।
శేషయ పాలిని రావె ॥ జననీ ॥ అం ॥

రాగం - సారంగ - అటతాళం.

మరువక వేడెదను । నామదిలోన । కరువెల్ల దీరగను । మరువాకా వేడెద ।
మహాలక్ష్మి నిన్నునె । అం హ్రీం క్రోం యనుచునె । హరుప్రియురాణి నిక ॥ మ ॥

౧. శ్రీం - క్లీం - ఏం - ఏం - ఐం - ఐం - సర్వవశంకరి ।
అం - లం - వషట్ । స్వాహా । లంయుం । దాదిశబందు ॥ మరు ॥

౨. ఆం - హ్రీం - క్రోం- ఓం- జపుం గ్రహాజనకర్షిణీ ।
ఏహీమహేశ్వరిరం అగ్నిదిశబందు ॥ మరు॥

౩. మం - మం- దం- ఖేం- గ్రహ । సంహారకారిణి ।
హ్రీం- హీంనారాహీశంయమదిశబందు ॥ మరు॥

౪. హ్స్ఫ్రీం-హ్స్ఫ్రీం- ఘుం- జం- ఠం- పరమంత్రస్తంభిని ।
కురుకురుకౌమారి । షంనైరుతిదిశబందు ॥ మరు॥

౫. శ్రీం- శ్రీం- షం- తం వం- ఐశ్వర్యదాయిని ।
వారవీంవైష్ణవి । వంవరుణదిశబందు ॥ మరు॥

౬. జం- ఝుం- లూం- యం- ఊం - ఫట్గుంజాగ్రహశత్రులను ।
చం- చం- చాముండేయం । వాయువ్యదిశబందు ॥ మరు॥

౭. ధం- నం- క్లీం- హ్రీం- శ్రీం- శ్రీం । ధనధాన్యములనొసగు ।
ధం- ధం- ఇంద్రాణిసం । వుత్తరదిశబందు ॥ మరు॥

౮. ఓం- సాం- సీం- యనినా । సంశయములదీర్చు ।
సూంసారస్వతిహం । ఈశాన్యాదిశబందు ॥ మరు॥

౯. జం- శ్రీం- షం- వర్ణముల । పసిడితల్లివివేగ ।
శశిముఖిబ్రంహ్మణి। అంపూర్ధ్వదిశబందు ॥ మరు॥

౧౦. లం- లం- ఆంవర్ణనుల । సర్వశత్రులదోలి ।
అధరామైనమః అం పాతాళదిశబందు ॥ మరు॥

౧౧. ఆం- హ్రీం- క్రోం- క్లీం వౌషట్। పరమంత్రభక్షిణి ।
ఓం- హ్రీం- క్ష్మ్ల్య్రీం- హుం- ఫట్మాం రక్షమాంరక్ష ॥ మరు॥

౧౨. మం- మం- రం- ఫట్యనుచులేముల నెడబాపి ।
హేమవిద్యలనొసగెలక్ష్మి కామేశ్వరి ॥ మరు॥

౧౩. ధారుణిలో వెల్ల । టూరిసుబ్రహ్మణ్య ।
చేరివారింటిలో శేవగైకొను జననీ॥ మరు॥

౧౪. జాలమేలతంగి । రాలశేషయనుడే ।
వా గా పహనక్త హా శ్రీ తీ రి । మరు।

రాగం - ఆనందభైరవి - ఆదితాళం

తల్లీ కామేశ్వరి ప్రోవవే । ఓ తల్లి కామేశ్వరి ప్రోవవే ।
మల్లెపువ్వులపూజ । కొల్లాగ జేసెదను॥ తల్లి ॥

౧. తల్లికల్పకవల్లి । తనయుడనాపైనీదు ।
చల్లనికృపవేడ । జల్లి వేమముగన్న ॥ తల్లీ॥

౨. తలితండ్రియుసతి। తనయులుసహోదరుల్ ।
యిల్లుబంధువులాపుల్ । కల్లానివేడుకొంటి ॥ తల్లీ॥

౩. మకారవతోడనీవె । దికారనినమ్మియుంటి ।
చకారనిమాతల్లి । చికారలా వెడబాపి ॥ తల్లీ॥

౪. బాధలనెల్లనెడ్డ । బాపి ప్రోవవేవేగ ।
ఆధారశక్తిజ్ఞాన । బోధజేసియువేగ ॥ తల్లీ॥

౫. రిపుకూలనెల్లవేగ । కృపదప్పిధరాగూల్చి ।
విపరీతమగులోక । వినోదమునుజూపి ॥ తల్లీ॥

౬. శంకరిఐం- క్లీం- । శార్వరిహ్రీంశ్రీం ।
పంకజానేత్రిసౌః । పాపాసంహారిణి ॥ తల్లీ॥

౭. పరమంత్రయంత్రతంత్ర । భక్షిణశిక్షిణిం ఆత్మమంత్రయంత్రతంత్ర।
ఆదిసంరక్షణిం । పరాశక్తిశ్రీశ్వేతపురపరిపాలినిం॥ తల్లి॥

౮. జాలామేలనేతంగిరాలశేషయుకవి ।
పాలినిఆదిశక్తిఫాలినిలోచనురాణి॥ తల్లి॥

కామేశ్వరిమంగళహారతి.

రాగం - సురట - అటతాళం.

మంగళంమంగళం । మాహేశ్వరి మంగళంమంగళం ।
మంగళమమచును । రంగుగనీకును పొంగుచుమనసుచె ।
లంగుచును బంగరుపళ్లెముల । శృంగారహారతులు ।
సంగతమీకనోసంగెదయుంబా॥ మంగళం॥

౧. వాదములోజిక్కి యేదరిలోచక । నీదుచున్నమది ।
వేదనలామొక మోదముతోనాదు । వేదనలెడబాపి ।
బోధజేసియు వేగ ఆదరించవె తల్లి॥ మంగళం॥

౨. చపలచిత్తుడనా । నెపములనెంచక కపటముడిగి ।
నీగుకృపయుంచుజననీ । ఉపముగనీజప తపములెరుంగని ।
అపరాధినీత లపునుంచక బ్రోవు॥ మంగళం॥

౩. ఛాయానికపటాది । మాయవేషములని కాయముజూపిన ।
గనజాలనె మాయతో భంగము । జేయకేనీకునె ।
ప్రాయంపుసుతుడనే । తోయజగంధీ॥ మంగళం॥

౪. పల్లవపాణినా యుల్లమురంజిల్ల । సలలితముగనీ ।
చరణాబ్జములను । మల్లెమొల్లలపూజ కొల్లాగజేసెద ।
చల్లనీమాతల్లి । కొల్లాపురీశ్వరీ॥ మంగళం॥

౫. ఫాలలోచనినీ లావణ్యరూపు । కోలాహలముగని ।
వేళజూపవె బాలుడనిన్నునె । చాలానమ్మియుంటి ।
లాలితంబుగబ్రోవు । ఫాలలోచనురాణి॥ మంగళం॥

౬. బుద్ధిలేకనేను హద్దుపిడచిబహు । దిగ్దేశములనెల్ల ।
దిరుగుచునుంటి వార్ధికతోనీదు । ముద్దుపాదములాసగి ।
వద్దనుజేర్చియా । ప్రొద్దుకామేశ్వరి॥ మంగళం॥

౭. కరుణతో శ్రీశ్వేతపురమునవెలకొన్న । వరఅగస్త్యేశ్వరునీ
వల్లభలలితే । ధరణిలో శేషాకవిధన్యునిజేసిన ।
పరమదయానిధే । పావనచరితే॥ మంగళం॥

రాగం - జంఝూటి - ఆదితాళం.

హారతులివ్వరె । హరుప్రియురాణికి ।
నాతిలలామలునయముతో కర్పూర॥ హారతు॥

౧. నృత్యముశేయుచు । భృత్యులై పాడుచు ।
సత్యముగనుమననిత్యకళ్యాణికి॥ హారతు॥

౨. యుల్లమురంజిల్లు । మల్లెలదండలు ।
చల్లనితల్లికి । కొల్లాగవేయుచు॥ హారతు॥

౩. అందముగనుమంచి । చందనమునుతెచ్చి ।
పొందుగ శ్రీత్రిపురసుందరిమెడబూసి॥ హారతు॥

౪. శ్వేతపురంబున । ఖ్యాతిగనెలకొన్న ।
దాతయాఅగస్త్యేశు । ధర్మసతికివేగ॥ హారతు॥

౫. వాసిగతంగిరాల । శేషయపోషణి ।
దాసులపాలిటి । తల్లిపరదేవికి॥ హారతు॥

బగళాముఖి మంగళహారతి.

మంగళంశుభమంగళం । మంగళకరముగు । మహేశ్వరినీకు॥ మంగళం॥

౧. క్లీంకారిశ్రీశివ । శంకరినీకును॥ మంగళం॥

౨. రాజరాజేశ్వరి । రాజీవలోచని॥ మంగళం॥

౩. అంగజవైరిశుభాంగి । శ్రీబగళాంబ॥ మంగళం॥

౪. కృపజూడవెజననీ । త్రిపురసుందరినీకు॥ మంగళం॥

౫. వరఅగస్త్యేశ్వరుని । వల్లభశ్రీలలితే॥ మంగళం॥

౬. శ్వేతపురవిహారీ । శేషకవిపాలినీ॥ మంగళం॥

త్రిపురసుందరి మంగళహారతి.

రాగం - బిలహరి - అటతాళం.

మంగళమిహశాంభవి । హేమాహిమా శృంగసంశ్రితసంభవీ ।
సంగతాయతజనతతిర్బహు । భంగదానవభుగ్నిచయా ।
సంగవైరమనోంగణనిల । యాంగనావినుతానుతాంచిత॥మం॥

౧. పంచభూతవిదారిణీ । విలసితముక్తసంచితమమకారిణీ ।
పంచపంచయుతాక్షరీకృత । పంచకోశవిహారిణీ ।
పంచదశహృత్ప్రపంచసముచిత । పంచశరహరసుందరీమణీ॥మం॥

౨. శతకోటిస్థితభూషణీ । నిరుపమధీరా శతసంఖ్యాశ్రుతిభాషిణీ ।
కృతకృతప్రతికృతవినోదిని । నతితయాంచితధృతినిధానని ।
అతులితప్రతిమానసముచిత । నందనీనవత్రిపురసుందరి॥ మం॥

3. లలితపల్లవపాణిని । భూరిభారరోలంబనిభవేణినీ ।
జలజలోచనితలిమబోణిని । మలయజాప్తమయూవిలాసిని ।
కలితతేజోల్లసితధామని । ఫలితమధుమృదుతులితచరణీ॥మంగ॥

౪. హాటకమణిభూషణీ । శ్వేతపురమానేటిమందిరపోషణీ ।
కోటికోటినిరాటఘాటన । మేటిమతసంఘాటశోద్ధిత ।
పాటలాధరితంగిరాలప్రతాపశేష । సమర్చితాంఘ్రిణీ॥ మంగ॥

అంబధ్యానకీర్తనలు - మంగళహారతులును.

సంపూర్ణం.

శ్రీరస్తు.

పంచీకరణతత్త్వము.

రాగం - ముఖారి - అటతాళం.

వినవే ఓ మనసా విరివిగ మదిని । గనవే ఓ మనసా ।

వినయముతో దేశికవర్యుల పాదసేవ । ఘనముగా గావించి తె।
తనను తాను నెరుగజాలక । మనసులో మర్మంబులుంచుక ।
ఘనులమే మనుచు దిరిగేటి । జ్ఞానహీనుల జేరిచెడక॥ వినవే॥

౧. మూలాధారమున । నాలుగుదళములనొప్పుచున్న ।
నాలుగక్షరములనపానవాయువు । నలభూమిముద్రయు ।
నారునూరులహంసల్ । సలలితంబుగ తుర్య్యాతీతయు ।
చెలగుచుండె కేచ్ఛశక్తియు । మెలుగ గణపతి పసుపుఛాయలా
మెలగుచున్న । మహిమగనవే॥ వినవే॥

౨. ఆరుదళములను అరసియున్న । ఆరక్షరములా ।
మీరియున్న పక్షిముద్ర జ్ఞానాశక్తి ।
ఆరునేలా హంసల్ నమరియుండెను । కూరిమితో వ్యానావాయువు।
నూమకొనియు డీనతుర్యము । చేరి స్వాధిష్టానరక్త ।
వర్ణమందున బ్రహ్మగనవె॥ వినవె॥

౩. దశదళములందు దశాక్షరముల్ । విశదముగానుండు ।
డాసి ఆరువేలహంసలడకొని।సుషుప్త్యావస్థాచిత్తము ప్రాజ్ఞుడభిమాని
భాసురముగ శివశక్తిటల్ । తేజాధాద్రిచే మణిపూరకంబున ।
వేసె పీఠముద్ర కృష్ణవర్ణమందున విష్ణుగనవె॥ వినవె॥

౪. తిరగు ద్వాదశ దళములయందు । ద్వాదశాక్షరముల్ ।
చేరి హృదయామందు । సీతాగ్నిహంకార ।
మీరి ప్రాణవాయువ । నారువేలంసలతో ।

పరాశక్తినవాహతంబులో । పలనులింగముద్రబూనుక ।
కోరినిలచెను శ్వేతకాంతితో । కొలువుదీర్చినశివునిగనుమిక॥ వినవే॥

౫. విశుద్ధమందెవిరివిగవెయ్యి । హంసలందుండే ।
ఆశమీరినస్వప్నావస్థాభిమానితె ।
జన్మమానస్సుమహాశక్తిమత్స్యముద్ర ।
దేశికులుదెల్పినషోడశదళముల్ షోడశవర్ణములను ।
డాసిజ్యోతివర్ణములోజీవుం । డాడుచున్నమార్గమెరుగవే॥ వినవే॥

౬. పరమాత్మదేవుడు । బంగరుకాంతిచెప్రబచూచునుండూ ।
కోటిద్విదళములనుదూరిరెండక్షరముల్ ।
మీరివిశ్వడుప్రకాశముద్ర కోపాగ్నిచే ।
సారెకునునుదానవాయువు । జాగ్రదావస్థాభిమానినై ।
చేరిఆజ్ఞెయమందుహంసలు చెలగుచున్నవివెయ్యిగనవే॥ వినవే॥

౭. మేటిసద్గురునిమాటయునమ్మి । చాటగనుగొనుమీ ।
పాటిల్లగనుగురుడాకాశముద్రయుభ్రాంతి ।
నూటిగవెయిహంసలతోటిసహస్రారమున ।
వాటమగుజ్ఞానాగ్నిచేబహు । తేటగానువాలలాడుచు ।
కోటిసూర్యప్రకాశమానుడైకొలువుదీర్చునాదుగనవే॥ వినవే॥

౮. తనువులలోస్థూలదేహాభిమానీ । నైనజీవుండూ ।
ఘనమగువిశ్వుడనిపేరువాహించుకొని । శతత్రీతత్వములతో ।
జాగ్రదవస్థలందుననటించుచునుండుసూమీ ।
తెలివిలోతెలివొందిసదా । మనసునాలోచించిఖేచరి ।
ముద్రబూనిమర్మమెరుగవే॥ వినవే॥

౯. ఘనసూక్ష్మదేహాభి । మానియగుజీవుండుతాను ।
వినయముతోతేజను । డనుపేరువహించు ।
కొనిపదహేనుతత్వములనుస్వప్నావస్థలం।

దునటించునుండునుమీఘనమగీమర్మంబు నెరిగిన ।
మనుజులేనిధరనుగొప్పమహాను నీయుత్తైన దెరుగవే॥ వినవే॥

౧౦. పూనికారాణ జేహాభిమానెగు । జీవుదూ(ప్రాజ్ఞా ।
డని పేరువహించిత్రయోదశతత్త్వను । లనుసుషుప్త్యావస్థాలం ।
దునటించుచునుండుసూమీ । వినయముతో దేశకవర్యుల ।
వనజములమదిమరువకుండిన । మనుజులేనీమర్మమెరుగుని ।
మాటనమ్మిబాటగనవె॥ వినవె॥

౧౧. ధరపూదుకంటికృష్ణవధూత । చరణాములందు ।
చేరితంగిరాల శేషయాఖ్యుడుసదస్థిగమతితో శేవజేయుచుండగపంచి
కరణమందునమర్మమెల్లను । కరుణబూనియు దెల్పెదీని।
మరుగు దెలసుకొన్నవారికి । పరమపదవీదొరుకున నెను॥ వినవే॥

పంచీకరణతత్త్వము.

సంపూర్ణము

శ్రీరస్తు.

పెండ్లి పాటలు.

గంధముబూసేపాట - రాగం - ఆదితాళం.

గంధముబుయ్యారారె । ఓసుందరాంగనలారా ।
పొందుగశ్రీహరికి॥ గంధము॥

౧. ఉత్తరిశ్రీహరి చిత్తమలరమంచి ।
అత్తరుగూర్చిన । నుత్తామైనశ్రీ॥ గంధము॥

౨. పువ్వుబోణులారా । పూర్ణేందుముఖునకు ।
రవ్వాశేయకనెమ్మి । జవ్వాజిగూర్చిన॥ గంధము॥

౩. పన్నాగశయనుని । పైపాటలనుబాడి ।
పన్నీరుజల్లివేగ । పరిమళమగుశ్రీ॥ గంధము॥

౪. సింధువేముకమీర । పుండరీకాక్షుని ।
అందనుశేతికర్పూర । దండలు మిడవేశి॥ గంధము॥

౫. కురులునున్నగదువ్వి । విరులదండలుజుట్టి ।
తీరైనకస్తూరి । తిలకమునొసటదిద్ది॥ గంధము॥

౬. చక్కనిదాజికాయ । జాపత్రిలవంగముల్ ।
వక్కలేలాకులతో । విడియాములందిచ్చి॥ గంధము॥

౭. వాసిగస్వేతపుర । వాసుడౌతంగిరాల ।
శేషయకవిహృద్యమేలునగునువేగ॥ గంధము॥

నలుగు పాట.

రాగం - హిందుస్తానికాఫి - ఆదితాళం.

నలుగుబెట్టెదరారా । నళినాయతాక్షావేగా ।
పలుమారుబిలచినా । బలుకవదేలరా॥ నలుగు॥

౧. చెలులందరూనూగూడి । తెలగుచుపాడెదరూ ।
చలమేలరారా శ్రీశౌ । పాలాపాపసంహారా॥ నలుగు॥

౨. అగడుశేయబోకురా । అనంతరూపాత్మకా ।
వగకాడరాతానినే । వలచీనదానరా॥ నలుగు॥

౩. అందమైనచందనమిం । పొందుగానునీమేనుకా ।
నందమూతోబూసినేడా । నందముందజేసెదాను॥ నలుగు॥

౪. పరిమళమగునున్ని । పిండిలోపసుపుగల్పి ।
సరగూనవాలుగీడెదా । జారచోరసుకుమారా॥ నలుగు॥

౫. పల్లవధరనేడు । మల్లెపూలాదం...
కొల్లాగనేనీమెడా । కోరిన... స్వామీ॥ నలుగు॥

౬. తోషహారతంగిరాలా । ...ఖ్యవినుతావశ ।
వేషజాగుశేయబోకు... వేగరాగామనోహరా॥ నలుగు॥

పూలబంతులపాటలు.

రాగం - హిందుస్థానికాఫీ - ఆదితాళము.

పూలబంతులాడగారా । ...లాగోపాలామతో॥ పూ॥
పాలితభక్తజనా । పాపాసంహారరాజా॥ పూల॥

౧. పునుగుజవ్వాజిమీన । బూసెదరారాఘవా ।
మనసూసంది...మేలా । మగవాడగానరోజా॥ పూల॥

౨. ముచ్చటదీరగను । ముదమూతోకస్తూరి ।
మెచ్చైనతిలకమూ । మెచ్చిదిద్దెదవేగా॥ పూల॥

౩. చిత్తరువ్వమేడాలోపా । లత్తారుపునుగారూ ।
ఓత్తూలసువ్వాసన । లెత్తగపారిజాతా॥ పూల॥

౪. పంతామేలరాస్వామి । చింతాలుదీర్చరా ।
వింతలింతగానుచూ । బంతిపూలచద్దలతో॥ పూల॥

౫. చిన్నిశ్రీకృష్ణరారా । నిన్నేకోరినానురా ।
సన్నుతాంగనామదీ । చిన్నబుచ్చకాపాన్నా॥ పూల॥

౭. చెలగూడుతంగిరాల । శేషయవరదూడా ।
నిలుపలేనురాదమీ । నీదానగానసామీ॥ పూల॥

రాగం - నాటకురంజి - చాపుతాళం.

బంతులాడరారా । పంతమేలసామి ।
వింతవింతగా । చామంతపూలచండ్ల॥ బంతు॥

౧. వేడెదనురారా । విడియమందుకోర ।
మోడిశేయకూర । నేమజాజిపూల॥ బంతు॥

౨. వన్నెకాడవని । నిన్నెకోరినారా ।
నన్నుగూడివేగ । పొన్నపూలచండ్ల॥ బంతు॥

౩. భక్తితోనునేనా । సక్తిగలిగియున్నా ।
యుక్తవయసునవా । సక్తిదీర్చవేగ॥ బంతు॥

౪. సారసాక్షునన్ను । వేరుశేయకురా ।
కూరిమితోవేగ । పారిజాతపూల॥ బంతు॥

౫. అందమైనయగరు । చందనాముగూర్చి ।
సుందరాంగమేను । కందముగాబూయ॥ బంతు॥

౬. కల్లగాదురార । అల్లిబిల్లికని ।
కొల్లగానుబోడ్డు । మల్లెపూలచండ్ల॥ బంతు॥

౭. మాటపాడెదనూ । కూటమికెనీవు ।
ధాటిగానుపూల । తోటలోకివేగ॥ బంతు॥

౮. వాసిగస్వేతాపు । రీశుడైవదన్న ।
కేశవునిదలచు । శేషయకవినుత॥ బంతు॥

రాగం - ఝంఝూటి - ఆదితాళం.

బంతులాడరాతానాతో । పంతమేలాగోపాలా ।
దంతివరదవింతయాచా । మంతిపూలచండ్లతో॥ బంతు॥

౧. పరమపురుషారారనేనీ । పాలబడినదానారా ।
అరమూరయికనేలనీన్నే । న్యాశయుంచియుంటిరా॥ బంతు॥

౨. తప్పులేన్నబోకుమంచి । తరుణామీఁదిమేరాసామీ ।
తెప్పునసంపెంగపూలు । దెచ్చినేఁ డ్లుగట్టితి॥ బంతు॥

౩. వగకాఁడా నీపైని నేను । వలపూజెందినానురా ।
అగడుశేయబోకు వేగ । పొగడాపూలచెండ్లాతో॥ బంతు॥

౪. సన్నుతాంగానీదుసొగ । సేన్న నెవరితరమూరా ।
వన్నెకాఁడా నిన్నెగోరి । యున్నానాతో నవ్వులా॥ బంతు॥

౫. వాసికెక్క స్వేతపురినీ । వాసచెన్నకేశవా ।
భాసురముగతంగిరాల । శేషకవిపాలకా॥ బంతు॥

తలుపుదగ్గిర పాటలు.

రాగం - హిందుస్థానీభైరవి- అటతాళం.

౧. భామా ప్రేమలేదా । తామసమేల నేతలుపుతియ్యవె సత్య॥ భామా॥

౨. ఏరామే రాయటరా । పోరాపోరుగిండ్లకు ప్రొద్దుపోవగపాప॥ యే॥

౩. వేమారు బిలిచినబలుకవూ। నీ-వె మోమోచన జేసిగులుకకూ।
కోమాలి వేగనాకోరి కావీర్చవె॥ భామా॥

౪. పలుమాఱునను బిల్వనేలరా । నిట్లు- పరవనితాలగోరబోకురా ।
సలలితముగనాతో సరసమాడుటమంచి॥ దే గా మేరా॥

౫. పరవనితాలాపొందుగోరనూ। ఇట్లు-పరుష్వహీనపుమాటలాడను।
పరమాత్ముడను నాకు। పత్నివి నీవేగ॥ భామా॥

౬. పరమాత్ముండైతె నేమిరా। యింతో- పరువుగల్గినవాడైతేమిరా।
పరవనితాలగోర।పాపమనుచు నెరుగ॥ వేరామేరా॥

౭. హరియనినను బిల్వనెరూగవె । నన్ను- హరిశౌత్రిమగనిగానేలవె।
సరగున నినుగూడు। సమయముగని వస్త్రీ॥ భామా॥

౮. గూడవచ్చితినన నేలనూ। నీతో- గూడూటకును నేనెగా వెలనో।
వాడవనితలు నీకు। వదినామరదళ్లేరి॥ ఏరామేరా॥

౯. కోపమునాపైపింకేలనే। యితర- కోమలులకండ్లజూడనే।
ఏపాపమెఱుగని। గోపాలుడను నేను॥ భామా॥

౧౦. గోపాలుడావైతే వేగము। గాను-గోవ్రాలగాచుటేయుచితము।
వేపారమెరుగాని। వెర్రిగొల్లలకిది॥ ఏరా మేరా॥

౧౧. అలిగినపని యేమో దెల్పవే। నీ-వనుమానములనన్ని మానవే।
యిలశివచ్చితినింక। నాలశ్యమేలానే॥ భామా॥

౧౨. అలసీవచ్చిననునాకేమిరా। యేం-మెలివేణులనుగూడితేమిరా।
అలుగూటకునునాకె। యంటూసొంటురనీవు॥ ఏరా॥

౧౩. కంటెకాసులపేరూదెచ్చితీ। నీ-కంఠమందునునుంచవచ్చితీ।
కంటకమికయేల। కాముకేళినిగరాడు॥ భామా॥

౧౪. కంఠెకాసులపేరుదీసుకో। మచ్చే-కటూలమెంటలధరించుకో।
తుంటవిల్తునివలన। తంటాలు లేకుండ॥ ఏరా మేరా॥

౧౫. నానుపట్టైనగుడ్లపేరును। ఓ- నలినాక్షినీకివ్వకెస్తును।
కానుకగాగొని కౌగిలియ్యవె సత్య॥ భామా॥

౧౬. నానుపట్టైనగుడ్లకోసము। యిపుడా। చానగాచుండేడిసమయము।
వానలు గురిసేని। వాతాలుమానునా॥ ఏరా॥

౧౭. సూర్యచంద్రహారమందుకు। నా-కార్యము నెరవేర్చవెందుకు।
భార్యవయినా తోటివాదములాడకు॥ భామా॥

౧౮. హొయలు బలుకుటనింకమానర। దాని-ప్రియముతో ప్రేమించినా ఫ
ప్రియతియతిభార్యయని పెద్దలుజెప్పవిన॥ వేరామేరా॥ (ర।

౧౯. వారిజాక్షిరో వినుమిప్పుడు। మేము-వారాల సొమ్ము నీకిస్తును।
కోరికదీరగకొదుమగుబ్బలనడుము॥ భామా॥

౨౦. ఆభరణములనుమంచువు। నీకు-వైభోగములుసల్పెటందుకు।
అంబోధిశయనవా। రాంగనను గాను॥ ఏరా మేరా॥

౧౨. కొమ్మారో నినుకోరివచ్చితి। మదను-డమ్ము వేయగమదినొచ్చితి।
కమ్మనిమోవీరస। మిమ్ము సమ్మతితోడ॥ భామా॥

౨౨. మారుడునీసుకుమారుడే। గాద-మీరి సాయక మేయక్రూరుడే।
ధీరుడనీకోరికె-।దీర్చమనుటాతగదు॥ లేరామేరా॥

౨౩. వాసీగ శ్వేతాపురమందువా। నన్ను-కేశవుడనియెరిగియుంటినా।
ఫేశలాంగినన్ను। ప్రేమించకుందువె॥ భామా॥

౨౪. వాసిగా శ్వేతపురంబునా।నున్న-కేశవుడనిగొప్పజెందినా।
భాసురాంగులయిండ్ల పాదచారినైదిరుగు ॥ లేరామేరా॥

౨౫. తంగిరాలకులాబ్ధిచంద్రుడో।మా-త్సంగతినెరిగినభక్తుడవు ।
పొంగుచు శేషయబగాజించగనుబోతె॥ భామా॥

౨౬. శేషయవరదూడవైతేనూ। సం-తోషమువర్ధిల్లునింకను।
శేషశయనాతల్ప। శీఘ్రిమె తెరచితి॥ రారామనోహరా॥

రాగం - కరహరప్రియ- అటతాళం.

౧. తలుపుదియ్యవె సత్యభామ । తామసంబికనేలనే।
పలుమరుబిలచీనగాని। బలుకకున్నవదేలనే ॥ తలుపు॥

౨. తలుపుదియ్యనుపోరనీదు । టక్కు-మాటలేలరా।
పలుమరూనను బిలువబోకుర। పాతకా సంహ్వారకా॥ తలుపుదియ్యను॥

౩. కోపమేలనాతో జెప్పవె। కోమలీనీవిప్పుడు ।
రావుజేసిని తాకరించుట । రమణినీకదితగునటే॥ తలుపుదియ్యవె॥

౪. సలలితంబుగ అర్ధరాత్రి । సమయమందునవచ్చియు।
తలుపుదియ్యమనుటనీకిది। తగదుతగదికపోపోరా॥ తలుపుదియ్యను॥

౫. కలికికావాటాముదియ్యని। కారణాముజెప్పవె ।
అలసివచ్చియువాకిటానే। నిలచియుంచుటన్యాయమా ॥ తలుపుది॥

౬. అలుకదీర్చేదానగాను। పిలచినాఫలమేమిరా ।
నిలచెయున్నవునీదుపేరు। నిజమునాతో జెప్పరా ॥ తలుపుదియ్యను॥

౭. పేరుజెప్పెదతలుపుదియ్యవె। ప్రేమమరచినావటె ।
వేరెరెయోచనలేటికేనే। వేణుగోపాలుడనే॥ తలుపుదియ్యవె॥

౮. వేణుగోపాలూడవైతే। వేగముగయాగొల్లనీల।
వేణులింఢ్ల కెపోరనాతో। వేడబములాడా కుగా॥ తలుపుదియ్యను॥

౯. కల్లగాడునమాటవినవె। చల్లపాలంమ్మెటివెర్రి।
గొల్లభామాలపొందునాకు। శెల్లంన టెఓకోమలీ ॥ తలుపుదియ్యవె॥

౧౦. కల్లలాడినఫలముయేమీరా। గొల్లగృహము లెల్లవిరుగు।
చల్లపాలను గ్రోలిభామలజక్క పెట్టుకవస్తివా॥తలుపుదియ్యను॥

౧౧. పెక్కు లీలాపరావనితల।చక్కబెట్టేటివాడగాను।
మక్కువతోనినేగోరివచ్చితి।మానినీమణివినగదె ॥ తలుపుదియ్యవె॥

౧౨. పంతమేలాజెల్ప రాపర। కాంతలిండ్లకుబోవకుండిన।
యింతరాత్రివేళవచ్చుట।యంతోవింతగనున్నదీ ॥ తలుపుదియ్యను॥

౧౩. మురయుచును మేల్। గిరులవెంబడిదిరిగిగోవులవెంటగైకొని ।
పరుగుపరుగునవచ్చినాగాని।ప్రొద్దుపోయెనెభామినీ॥ తలుపు॥

౧౪. శ్రీశ శ్రీమత్శ్వేతపురనీ।వాసుడౌధరతంగిరాల ।
శేషయాఖ్యుడునీవిచిత్రము।తెలగుచునునాతో జెప్పరా॥తలుపు॥

౧౫. తలుపుదీసెదనురకృష్ణ। తప్పులెన్నబోకురా ।
కులుకుచునుపూలపాన్పపై వేగ।గూడికొగాలించరా॥తలుదీసెదను॥

బువ్వము బంతిపాట,

రాగం - కమాచి - అటతాళం.

రారెబోచెలులారసీతా। రామచంద్రులబువ్వమూ ।
నేరెయోచనలేటికేబహు। వేగవపోయిబూతము॥ రారె॥

౧. యేడువారములాస్యములన్ని।నేడుమనముధరించుకుందము ।
మోడిశేయకరాములసా।మూహముగనుగొందమూ॥రా॥

౨. పట్టుచీరెలుగట్టిమనము। చెట్టబట్టలుబట్టుకొనిఘన ।
పట్టభద్రునినెదుటనిలచిపాటలన్నిబాడుదాము॥ రా॥

౩. శృంగరామైనట్టిముగ్గులు। అంగనాలుశేశిరి।
బంగరుఅరిటాకువేశి। బంతులెన్నోదీర్చిరీ॥ రారె॥

౪. వున్నతంబుగనన్నివిధములఁ । వూరగాయలుబంతులంబడి ।
సన్నుతాంగులుదిరుగుచునుబహు । జక్కగావడ్డింతురూ॥ రా రే॥

౫. దినుసుదినుసుకూరగాయలు । దివ్యముగపక్వంబుజేసి ।
మనసుతృప్తిదీరగనుము । మ్మాటికీవడ్డింతురూ॥ రా రే॥

౬. అందమైనాకందిపప్పు । ఆజ్యమునువులుసూనుచాగు ।
సుందరాంగనలెల్లబల్యా । నందముతోవడ్డింతురూ॥ రా రే॥

౭. చెప్పతరముగాసిగొప్ప । అప్పడంబులువడియములనూ ।
వొప్పగాదినువారికెల్ల । వనరుగావడ్డింతురూ॥ రా రే॥

౮. మేలుసబ్బాబియ్యమూవు । పాలుచక్కెరతోడనుబహు ।
మేలుగావండీనపర । మాన్నమువడ్డింతురూ॥ రా రే॥

౯. దూదుఫేడబర్ఫీ వలావా । దివ్యమైహాబూందిలడ్డు ।
మోదముతోజీలేబిఫేణీ । ముఖ్యముగవడ్డింతురూ॥ రా రే॥

౧౦. గారెలుఅరిశేలుపూర్ణం । బూరెలుబహుగొప్పనూనుగు ।
బూరెలువడ్డించినేడూ । బువ్వమూసాగింతురూ॥ రా రే॥

౧౧. అందమగుపందిటిలోదాస । బృందమధ్యమునందునున్నశ్రీ ।
మందగమనునిమోముజూడయా । నందముందుదున్నదీ॥ రా రే॥

౧౨. శ్రీశశ్రీమత్స్వేతపురని । వాసుడౌధరతంగిరాల ।
శేషయాఖ్యుడుచేరిగొలచె । శీతరాములానందమూ॥ రా రే॥

కోట్నాల పాట.

౧. భామలారరారేసీత । రామచంద్రునెదుట ।
ప్రేమమీరకోట్నాలపాటబాడరే॥ సువ్వీ-సువ్వాలవే॥

౨. ఘనులుసురమునులుపుర । జనులెల్లఘనమైన ।
దినుసుదినుసువడ్లునేడు । దెచ్చిరుంచిరీ॥ సువ్వీ-సువ్వాలవే॥

3. వినయామూతోదినుసువారి । పడ్లగంపలానుచే ।
కోనిరామునెదుటనేము । కోట్నాలుదంపవే । సువ్వీ-సువ్వాలవే॥

౭. ఆ(టగఙ్ఞవాడ్లు పా। లా(టగఙ్ఞపివాడ్లు ।
వా(టగఙ్ఞవాడ్లు నేడు। ప్రేమతోడనూ॥ సువ్వి॥

౫. వెలవడమువడ్లు మేల్। మొలకోలు కెలావడ్లు।
చెలగుచును నేమలివడ్లు । జిలమువడ్లును॥ సువ్వి॥

౬. వడ్లుకుసుమవడ్లుసాంభవ। వడ్లుమేల్‌చిన్నసాంభవ ।
వడ్లుపిన్నకుసుమలాను। వర్ణింపుచూ॥ సువ్వి॥

౭. ధాటిగానుఅకుఱల్లు। మేటిచన్నంగివడ్లు ।
చీటేము త్యాలవడ్లు। సొంపుమీరగ॥ సువ్వి॥

౮. రామసాగరాలవడ్లు। రమ్యమైనబుడమవడ్లు ।
శేమరును కేసరివడ్లు। విషమకోరలు॥ సువ్వి॥

౯. పొట్టిసల్లవరివడ్లు। పొంకముతో సన్నవడ్లు ।
పొట్టికేసర్లవడ్లి। పుడమియందున॥ సువ్వి॥

౧౦. వడ్లురాజభోగాలు। వడ్లుండిల్లిభోగాలు।
వడ్లుంబంగరుతీగ। లాడ్లుసుఖవాసులూ॥ సువ్వి॥

౧౧. సారెకును గుత్తికుసుమల్। సొగసైనకాకిరెకఱల్ ।
కోరికొనమాణిలు। గఙ్ఞవడ్లునూ॥ సువ్వి॥

౧౨. ధరనుపండుచున్నవడ్ల। ధాన్యమూలనామములను।
వరసగాను పాడరమ్మా। వనితాలందరూ॥ సువ్వి॥

౧౩. వాసికెకుఱ స్వేతపురసీ। వాసుదేవతంగిరాల।
శేషకవివరదు నెదుట । చేరిపాడరే॥ సువ్వి॥

ఒప్పగింతలపాట.

జానకని శ్రీరామచంద్రునకునిచ్చి ।
జనకమహారాజు జేసె తాపెండ్లి॥ గౌరికళ్యాణ॥

౧. ఘనులుసోమాదిత్యులును। సురలుగూడి। సనకాదిమును లెల్ల।
సన్నుతింపగను। కనకపూవుష్పములవానగురియగను।
దేవదుందుభు లెల్ల। దివి(మోయగను॥ గౌరి॥

౨. వినయము తో పురజనులు వినుతి సేయగను ।
ఘనరామచంద్రుడు కదలెనావేళ। జానకిని స్నానము జేయమను చూను।
జనకునకు భూరూను। జెప్పెద శరధుడు॥ గౌరి॥

౩. దశరధునిపలుకులను జనకుని సతి । విశదముగ వినితమా।
వదినెతో బలికె। పసిబాలముద్దులాపణతి సీతమ్మా।
కసరకను గైకొని । కరుణించరమ్మా॥ గౌరి॥

౪. ఏమేటేటినోములు। యెన్నెన్నో నేము।
మాటిమాటికినోయూ। మాయింట వెలసె।
ఆటపాటలతోడ అంబరంబుగను।పాటిల్లగా పెరిగె।బాలసుకుమారీ॥

౫. కన్నులాపండుగనుగని పెంచినాము। వన్నెమీరిన పసిడి।
వుయ్యాలలోను। చన్నుమీరగ పూలపాన్పుపై వీసి।
వున్నతంబుగనుంచి। వూడుచుంటిమీ॥ గౌరి॥

౬. ముసిముసినగుమోము ముద్దులా సీత। పసితనముచే ఆట ।
పాటలాడినా। కసరించికోపించకను పెంచి మేమీ।
వశముజేసితిమమ్మా । వనజాక్షినిదుగో॥ గౌరి॥

౭. మాముద్దులాపట్టిసుముగన్నతల్లి। మావనోహారి యీది ।
మాచేతిచిలుకా। మామనసురంజిల్లు ।
మాణిక్యమీది । మామగువసుందరిని మన్నించరమ్మా॥గౌరి॥

౮. నాసుతూరాలనీనమ్మబోకమ్మా। నీసుతురాలని నె వరుంచవమ్మా।
ఆశతో పెంచిమీకొప్పగించితిమి। ఆసక్తితో మీరూ। ఆదారించండి॥

౯. మాపణతి గాదంటి। మీపణతి యంటి । యీపణతినీమి ములా।
మేలుకొమ్మంటి। కోపమూమదిబూనికొట్టిశట్టకనూ ।
కాపాడరమ్మినుగో। కనకంపుబొమ్మా॥ గౌరి॥

౧౦. తానుకోరినచిచీరెవికలనునిచ్చి। మనసురంజిల్లాగా ।
భరణామూలానిచ్చి। ఘనముగా పెంచితిమి జానకిని మేము।
కనులారజూచితె। కలికెవిగుబాంమూ। గౌరి॥

౧౧. ముప్పూటలన్నము ముదముతో బెట్టి। గొప్పగా పెంచితిమి।
కొప్పగించితిమి। పసపాటలను యేమి పణతి యెరుగాదు।
పనిపాటలను నేర్పి। పాలించుకొండి॥ గౌరి॥

౧౨. జనకుని సతియపుడు। జానకిని బిలచి। ఘనమగు నీతులు।
కరుణతో జెప్పె। మనసు దిగులొందకుమా తల్లి నీవు।
మనయింటిలోకన్నా। మర్యాదనొందుమా॥ గౌరి॥

౧౩. పతిఆజ్ఞలో బడియుండుమా తల్లి। పతిమాటకెదురాడ।
బలుకాబోకమ్మా। అత్తమామల ఆడబిడ్డమాటలకూ।
అడుగుదాటకనీవు। అణిగుండవమ్మా॥ గౌరి॥

౧౪. మరిదిలక్ష్మణుడెంతో। మహాబుద్ధిశాలి। మరియాదగా నీవు।
మాట్లాడుచుండుమా। భరతశత్రుఘ్నులు బహుమంచివారు।
పరువుగా నీవుండుమా। బంగారుబొమ్మ॥ గౌరి॥

౧౫. ప్రీతితో జనకుని సతి జానకీకి। హితవాక్యములనీ।
రీతిబోధించె। పసిడిపళ్ళెరమందు పాలుంచుకొని।
పసిబాలకరమును। పాలానుముంచె॥ గౌరి॥

౧౬. మురయుచును జానకీకరము బట్టుకొని।
శ్రీరాముచేతులో నెయ్యొప్పగించె। హంసవలె నడచేటి ఆ జానకీని।
కౌసల్య చేతులో చెయ్యొప్పగించె॥ గౌరి॥

౧౭. పసిడివన్నెగలా పణతి జానకినీ। దశరథుని చేతులో చెయ్యొప్పగించె
సుకుమారిగా పెరుగుచున్న జానకిని।
కైకమ్మ చేతులో చెయ్యొప్పగించె॥ గౌరి॥

౧౮. తమలపాకువంటి తరుణి జానకిని। సుమిత్ర చేతులో చెయ్యొప్ప
గించె। శతపత్రసౌకర్య జానకిని పుడు। శాంతమ్మ చేతులో చెయ్యొ
ప్పగించె॥ గౌరి॥

౧౯. తామరపువ్వువంటి భామ జానకినీ। సుమిత్రి చేతులో చెయ్యొప్పగిం
చె। మరకతము కాంతిగల మగువ జానకినీ। భరతుని చేతులో చెయ్యొ
ప్పగించె॥

౧౦. ప్రీతితో బెంచిననాతిజానకిని। శెత్శ్యఘ్ను చేతూలో చెయ్యొప్పాగించె।
పేరుపేరున పెళ్లి పెద్దలను బిలచి। వారలందరికినివ ప్పాగించెనూ॥ గౌ॥

౧౧. కురులునున్న గదువ్వివిరులనూ ముడచి। అరుదుగాన త్రింటి।
కంపాబూసిరి । వెలలేనిచీరె రెవికలను దెచ్చిరి।
కలికిజానకికీని కట్టబెట్టిరీ॥ గౌరి॥

౧౨. కోరిచాసొమ్ములన కొదువలేకాను। కూరిమితోయిచ్చిరి ।
కానుకాగాను। మునిమునినగు మోముముద్దుజానకికీ ।
పసుపుకుంకుమసకలా। పలమూలనిచ్చే॥ గౌరి॥

౧౩. ఆభరణములు దెచ్చిరి అంగనాలపుడు। శుభగాత్రిజానాకి।
ధరియించేనపుడూ। చెన్నొందుచున్నట్టిజానకికినపుడు ।
అన్నికానకలిచ్చిరంపీరావేళ॥ గౌరి॥

౧౪. చకర్నిజానకిని చంకనెత్తుకుని। మకుటవతి సెకిలీ।
ముద్దాడూకొనిరి। జానకిని పైనము జేసి రావేళ।
జనకునిసతిమాది । దిగులొందాగానూ॥ గౌరి॥

౧౫. జానకిని చేబట్టి జయరాముడు రాత్రి। వినయముతో।
నయోధ్యానేగాజెనూ। పట్టణంబును శీతాపతికెగట్టిరి ।
పట్టాభిషేకూలై । పట్నామేలిరి॥ గౌరి॥

౧౬. స్థిరముగను శ్రీ శ్వేతపురమునందూనా । వర జెన్న కేశవ।
తారు నెదుటను। చేరితంగిరాల శేషయ్యాఖ్యాడు।
కూరిమితోనిపాటకోరిజేసెనూ॥ గౌరి॥

పెండ్లి పాటలు.

సంపూర్ణము

శ్రీ ర స్తు.

కామేశ్వరికోలనుపాటలు.

గౌరీశివశంకరుడూ। ఘననందినెక్కి। కరుణాతో కైలాసా।
గిరులాకునేగె। వరనజాడుకోలనుకర్త। వనజాక్షితాను।
పరికించిమేదుగురు। ఆడంగజూచి। హరనిర్వగంటివా।
ఆనందకోలను। కరుణాతో దేవతుల। కనులారగంటి ।
పరదేవిపరంజ్యోతి। శోతన్నగంగ। పరికించిప్రళయకాల।
వీరాభద్రుండు। పరివారదేవాతుల్ ।బాగుమీరగను।
సరగూనగర్భమునజన్మించవలెను ॥ మన॥

పల్లవి.

౧. మనమంతపాడంగమనకాము వెలసె। మనమూనవేడంగమనయింట వెలశె।అనుదినమును వేడఅక్కల్లు వెలశె।ఘనలక్ష్మికామేశ్వరీకోలనాడరంమీ॥ మన॥

౨. తోడానెదేవికిడాహామాయేను। ఘుడియాలోశూలము చేకోలమున్ర త్నించే। వేడుకతోశూలాము వెంటనేవుదకం ।
వచ్చియాకోల్లనెల్లవేగనీందేను।మూముదోశఘ్యానుమూందారగించె।
మేదుమాముకునుగూడి। యేకామైగలశె ।
ఆవేళాదేవికియే ణాగర్భంబు।నాడెఘుడియలమీదనతిథారామాయే।
తోడానెతోష్మిదిఘుడియలకుతూలె। వేడూకతోడాను వేగాదేవతులు చూడాసొంపుగబుట్టె। చోద్యాముగాను॥

3. అరికాళ్ళిబుట్టిందిఅతివావిసుకంమ।అతివావిసుకంమ్మగట్టెఅందామౌపట్టు । మడమల్లాబుట్టిందిమహాలక్ష్మితాను। మహాలక్ష్మితాగట్టెమంచిదోకపటు॥ మన॥

మెడమల్లాబుట్టిందిమహాలక్ష్మితాను। మహాలక్ష్మితాగట్టెమంచిదొకపట్టు ॥ మన॥

౪. కెందితొడలనుబుట్టెకీరవేణమ్మా। కీరవేణితాగట్టె కలంకారీపట్టు। పైతొడలాబుట్టిందిసేరావేణమ్మా। పేరవేణితాగట్టె। పచ్చానీపట్టు॥ మనమామపాలకొలను॥

౫. బొడ్డగావాన బుట్టెనుబోతన్న తాను। బోతన్నతాగట్టెపీతాంబరమ్మా। వీపూ బాబుట్టెను। పిగంన్నా తాను। పీనన్నతాగట్టె వెలలేనిపట్టు॥ మ॥

౬. చంకల్లాపుట్టెంచజక్కులంమ తాను। జక్కులమ్మ తాగట్టెచక్కానిపట్టు। కరమూలపుట్టిందికూనలమ్మ తాను। కూనలమ్మతాగట్టెకోరినపట్టు ॥ మన॥

౭. కన్నులాబుట్టిందికలికీకామమ్మ। కామమ్మతాగట్టెకనకంపుపట్టు। మేమగురుకళ్లలను। భయముగా నట్టె। శ్రీవాజెమ్మ తాగట్టె తెల్లనిపట్టు॥

౮. పిక్కల్లబుట్టింది అంకమ్మతాను। అంకమ్మతాగట్టెఆనుదయినపట్టు। మోకాళ్లబుట్టిందిమురంబతాను। మారెమ్మ తాగట్టెముఖమళ్లపట్టు॥ మన॥

౯. పక్కల్లాబుట్టిందిపుణతిపోలేరు। పోలేరుతాగట్టె ప్రియమైనాపట్టు। గొమ్ములాబుట్టింది రమణిసొప్పలాకె। రమణిసొప్పటకెగట్టెరంజిల్లెపట్టు॥ మనమాడూమపాల॥

౧౦. గోళ్ళనుబుట్టింది గోగులమ్మతాను। గోగులమ్మతాగట్టెగోరంచుపట్టు పిరుదుల్లాబుట్టిందిపోచమ్మతాను। పోచమ్మతాగట్టెపోకంపుపట్టు॥ మ॥

౧౧. నడుమల్లాబుట్టిందినతవశీతలా। నతివాశీతలగట్టెనల్లానిపట్టు । వేలనుబుట్టింది వారాహితాను। వారాహితాగట్టెయుద్రనిపట్టు॥ మ॥

౧౨. బాహువులాబుట్టింది బాలాంబతాను। బాలాంబతాగట్టెబంగారుపట్టు। గూళ్ళల్లోబుట్టిందిగురవమ్మ తాను । గురవమ్మాతాగట్టెకుదురైనపట్టు॥ మన॥

౧౩. కంఠమునాబుట్టింది గ్రామేశ్వరీసి। గ్రామేశ్వరితానగట్టికోరినాపట్టు చవులల్లోబుట్టిందిచంచమ్మతాను। చంచమ్మతానగట్టి। చంగల్వాపట్టు॥ మన॥

౧౪. ముఖమునాబుట్టింది మోహనాంగితాను। మోహనాంగి తానగట్టె మోహాంపుపట్టు। ముక్కునబుట్టిందిముత్యాలమ్మతాను। ముత్యాలమ్మతానగట్టెమొద్దులపట్టు॥ మన॥

౧౫. మెడలానుబుట్టింది మద్దెలమ్మతాను। మద్దెలమ్మతానగట్టె మకుటవగుపట్టు। సిరసూనాబుట్టింది చిత్స్వరూపితాను। చిత్స్వరూపితానగట్టెస్థిరమైనాపట్టు॥ మన॥

౧౬. దీటూగానూటొక్కదేవతులపుడు। బాటీదినమునబుట్టె। నాట్యమాడుచునూ। కోటీరిపులనయినాగెలిచెటివారు। బాటిల్లుచుండిరి। బాల్యపాయమున॥ మన॥

౧౭. పుట్టుచుఅక్కల్లుయేమిఅడిగేరు। పుట్టుచుఅక్కల్లుతగిలమడిగేరు। పుట్టుచుఅక్కల్లుయేమిఅడిగేరు। పుట్టుచుఅక్కల్ల జలకామడిగేరు॥

౧౮. పుట్టుచుఅక్కల్లుయేమిఅడిగేరు। పుట్టుచుఅక్కల్లుపసుపుఅడిగేరు। పుట్టుచుఅక్కల్లుయేమిఅడిగేరుపుట్టుచుఅక్కల్లుకుంకుమడిగేను॥ మన॥

౧౯. పుట్టుచుఅక్కల్లుయేమిఅడిగేరు। పుట్టుచుఅక్కల్లు గంధమడిగేరు। పుట్టుచుఅక్కల్లుయేమిఅడిగేరు। పుట్టుచుఅక్కల్లుపూలుఅడిగేరు॥

౨౦. పుట్టుచుఅక్కల్లుయేమిఅడిగేరు। పుట్టుచుఅక్కల్లుపూజలడిగేరు। పుట్టుచుఅక్కల్లుయేమిఅడిగేరు। పుట్టుచుఅక్కల్లుధూపమడిగేరు॥ మన॥

౨౧. పుట్టుచుఅక్కల్లుయేమిఅడిగేరు। పుట్టుచుఅక్కల్లు దీపమడిగేరు। పుట్టుచుఅక్కల్లుయేమిఅడిగేరు। పుట్టుచుఅక్కల్లు సూపాజ్యాన్నమడిగేరు॥ మన॥

౨౨. పుట్టుచుఅక్కల్లుయేమిఅడిగేరు। పుట్టుచుఅక్కల్లుచీరెలడిగేరు। పుట్టుచుఅక్కల్లుయేమిఅడిగేరు। పుట్టుచుఅక్కల్లురవికలడిగేరు॥ మన॥

౨౩. పుట్టించుఅక్కల్లుయేమిఅడిగేరు। పుట్టించుఅక్కల్లువిడియములడిగేరు। పుట్టించుఅక్కల్లుయేమిఅడిగేరు। పుట్టించుఅక్కల్లుప్రయ్యాల్లడిగేరు॥ మనమ్మాడుపాలకొలను॥

౨౪. పేరింటిఅక్కల్లుయేమిఇచ్చేరు।పేరింటిఅక్కల్లువరముతిచ్చేరు।యేటేటఅక్కల్లుయేమిఇచ్చేరు।యేటేటఅక్కల్లుశుభమూలిచ్చేరు॥

౨౫. గోరిగొలచినఅక్కల్ యేమిఇచ్చేరు। కోరినకోరికల్కొనసాగించేరు। నిరతముఅక్కలనునెరనమ్మియుంటె। కరుణించుశ్రీఆదికామేశ్వరమ్మా॥ మన॥

౨౬. వకరుఅంటేటితగిలంవకరుఅంటారు। వీర్నిభరియించమనవశముగాదెనను। వకరుఆడేటిజలకంవకరుఆడరు। వీర్నిభరియించమనవశముగాదెనను॥ మన॥

౨౭. వకరుపూశేటిపస్పవకరుబుయ్యారు। వీర్నిభరియించ మనవశముగాదెనను। వకరుబెట్టేటిబొట్టు వకరుబెట్టారు। వీర్నిభరియించ మనవశముగాదెనను॥ మన॥

౨౮. వకరుపూశేటిగంధంవకరుబుయ్యారు। వీర్నిభరియించమనవశముగాదెనను। వకరుముడిచేటిపూలు వకరుముడవరు। వీర్నిభరియించమనవశముగాదెనను॥ మన॥

౨౯. వకరుఅంటేటిపూజావకరుఅందరు। వీర్నిభరియించమనవశముగాదెనను। వకరుగైకొనుధూపంవకరుగైకొనరు। వీర్నిభరియించమనవశముగాదెనను॥ మన॥

౩౦. వకరుతెందినదీపంవకరూతెందరూ।వీర్నిభరియించమనవశముగాదెనను। వకరుతినెడినైవేద్యాన్నంవకరుతినారు। వీర్నిభరియించమనవశముగాదనెను॥ మన॥

౩౧. వకరుగట్టినచీరెవకరుగట్టారు। వీర్నిభరియించ మనవశముగాదనెను। వకరుతొడిగినరైకెవకరుతొడగరు। వీర్నిభరియించమనవశముగాదనెను॥ మన॥

౩౨. వకరువేసెటివిడియుంవకరు వెయ్యారు।వీర్ని భరియించమనవశముగా దనేను।వకరువూగటివుయ్యాలవకరువూగారు। వీర్నిభరియించ మనవశముగాదనేను॥ మన॥

౩౩. ఛాకాలితెచ్చినాచలవపడతలను। తాకావద్దనితీసిదాచివుంచిరీ। ఆకులకట్టానుచేతాబట్టుకుని। అతికోపావేశమునాఅగ్నికురుపించ కాకకన్నులతోటికసరించేసరికి। యీకట్లఖ్ఖనుమనకు యికతరము కాదు। సుదతీసూభద్రానుబిలువారెవేగా। సరగునశపియించిచ నుదెంచిపోను॥ మన॥

౩౪. పార్వతీశ్వరులువూబలికినమాటల్। బాలూలువినివేగ బలికెవారీ తో। శరణుజేశెదాముసూభద్రమామ। శపియుంచకనుచేసికరుణిం చమనిరీ॥ మన॥

౩౫. అంతటహరునకుఅతిప్రేమగలిగి। సంతోషమునతనసతితోడబలికె షంతముతోడసూభద్రకుకభుడు। పంపవద్దనివేగబలికెతానపుడు॥

౩౬. శివునివాక్యములాసూచిత్తమందుంచి। శివశెక్తిసంతోషచిత్తురా లయెను। మనసురంజిల్లేటి మాతపిత్రులకు। వినయముజేసిరీవేగ బాలూలు॥ మన॥

౩౭. మంములందరీనిరంమ్మనిపళడి। మందహాసము నందుముదమ్మూతోను। చి। సరగూనగైకొనిచనుదెంచిమీరుపాకేటినదిమీద బెట్టిరమ్మనిరీ॥మ॥

౩౮. బాలూలుబలికినపలుకూలువీని। పాలలోచనూడుబలికగారితో।మే లుమందహాసమూనుగైకొని।వాలాయముగనదిలోవదిలిరమ్మనెను॥

౩౯. వెంటనెహరువాక్యంవినిమందహాసం। వేగమెనదిమీదవిడచెతాగారి। అంతటబాలులుఅడలగజూచి। అందరినియేకాతీఆదరించేను॥మ॥

౪౦. కంటకమునుబూనికామింమ్మతాను। వెంటనెపోన్నల్లుదాటివచ్చె ను। వున్నతంబుగవింపు పొగడల్లుదాటి। తిన్నగతనతండ్రీ తొడల పైనిలచె॥ మన॥

౪౧. వన్నెవన్నెపూలుకన్నూలజల్లి। చన్నుమీరగశివునికన్నూలుమూసె॥ కన్నూలుగనుపించకనుశివుమునిద్ర। అన్నపానాదులుఅన్ని తా విడచె।

౪౨. తోడనేహారుడూతనతోయజాక్షితో । మోడిశేయక శకునమాడిగిర మ్మనెను । బంగారుచాటలోపసిడిముత్యాలు । బోసుకశ్రీగౌరిబయ లుదేరెను॥ మన॥

౪౩. చేరిశ్రీవేల్పూలసానినీజూచి । సరగూనశకునాముజెప్పమనిఅడిగె । చలగూచువేల్పులసానీగారికి । సలలీతముగ జెప్పెశకునమావేళ॥మన॥

౪౪. వచ్చిరీవీరూలువాలలాడుచును । సంచితములుతమకు సంభవించిన వీ । వరుసగ జెప్పేదవినవమ్మతల్లి । హారునకుకంన్నూలు అగుపాడ వంమ ॥ మన॥

౪౫. సఖియాలుమీనగరానవెలశేమన్నారు । చలిమీడిపానకం అడుగుతు న్నారు । చెలియాలుమీనగరానవెలశేమన్నారు । పూలుకుంకుమప సువుఅడుగుతున్నారు॥ మన॥

౪౬. పణతులుమీనగరానవెలశేమన్నారు । పట్టుచీరెలురెవిక లడుగుతు న్నారు । కాంతాలుమీనగరానవెలశేమన్నారు । ఘనసూపాజ్యాన్నం అడుగుతున్నారు॥ మన॥

౪౭. యింతకుమించినచింతలులేవు । యింతితమనగరికియిక వెళ్ళుమనెను । శివశక్తీప్రసన్నూశీఘ్రముగానూ । శివునితో తామనవిజేయసాగెనూ॥

౪౮. సంచితములుమనకూ । సంభవించినవీ । వచ్చిరీవీరులువాలలాడుచు ను । హారునకుకన్నులు అగుపడవాని । వరుసగజెప్పెను వేల్పూల సాని ॥ మన॥

౪౯. సఖియాలుమీనగరానవెలశేమన్నారు । చలిమీడిపానకం అడుగుతు న్నారు । చెలియాలుమీనగరానవెలశేమన్నారు । పూలుకుంకుమప స్పు అడుగుతున్నారు॥ మన॥

౫౦. పణతులుమననగరానవెలశేమన్నారు । పట్టుచీరెలురెవికెలడుగుతు న్నారు । కాంతాలుమననగరానవెలశేమన్నారు । ఘనసూపాజ్యా న్నము అడుగుతున్నారు॥ మన॥

౫౧. మన్నెవాళ్లు తాళాలు పెంచివేళములు। వాద్దికళో పిలపించివాయించమని రీ। వనములలోకో వెలలు ఘనముగగూయి। వినయముతో అక్కల్లు వచ్చిరాపురికి ॥ మన॥

౫౨. శ్రీలక్ష్మి అక్కల్లు శృంగారచెలులూ। మేలయినయానజుదుకోలను తా గొలచె। ముత్యములారీతెయీ ముద్దులకోలను। చందనముయీకోల ముచల్లాసిఘూలి॥ మన॥

౫౩. వజ్రములవంటివట్టివికోలనూ। వనరాగుమాణిక్యంవంటియీకోలనూ। గంగపొంగేటికోలను। కదలేటేవ్వుదకం। రంగాగుయీకోలనుమంగళాకరము॥ మన॥

౫౪. పచ్చిపసుపు ముద్దచేతబట్టుకుని। సఖియాలుకోలనాడపయి నామైనారు। త్సాయాపసుపుముద్దచేతబట్టుకుని। చెలియాలుకోలనాడపయి నామైనారు॥ మన॥

౫౫. ఆణుకు పసుపు ముద్దచేతబట్టుకుని। పణతులుకోలనాడపైనమైనారు। కస్తూరిపసుపునూ కరమూనబట్టి। కాంతాలుకోలనాడ పయినమై నారు॥ మన॥

౫౬. అరికాళ్ళబుట్టింది అతివెవిసుకమ్మా। అతివెవిసుకమ్మగోరె। అందమవ్యకోలను। మడమల్లోబుట్టిందిమహాలక్ష్మితాను। మహాలక్ష్మితాగోరె ముత్యాలకోలను॥ మన।

౫౭. కెందొడలాబుట్టినకేరవేణమ్మా। కేరవేణితాగోరె కమలాలకోలను। పైతొడలాబుట్టినపేరవేణమ్మా। పేరవేణితాగోరె ప్రియమైనకోలనూ ॥ మన॥

౫౮. బొడ్డునబుట్టినపోతన్నతాను। పోతన్నతాగోరుపద్మాలకోలనూ। వీపూనబుట్టినవీరన్నతాను। వీరన్నతాగోరెవిచిత్రంపుకోలనూ॥మ॥

౫౯. చంకల్లాబుట్టినజక్కులమ్మా తానూ। జక్కులమ్మాతాగోరె చల్లానికోలను। కరమూలబుట్టినకూనలమ్మతాను। కూనలమ్మతాగోరెచందనపుకోలనూ॥ మన॥

౭౦. కన్నులాబట్టినకామంమతాను । కామంమతాగౌరి కనకంపుకొల
వా। నాటాకట దేవతులు నాట్యమాడగనూ । బోటులందరుకొల
నుపాటపాడేరు॥ మన॥

౭౧. చలగూచుముత్యాలకుంచచేబట్టి। శ్రీలక్ష్మికామేశ్వరి కొలనాడవ
చ్చే। ప్రియమాగుకెంపూలకుంచచేబట్టి। పేర్వాణికొలనాడప్పైనా
మైవచ్చే॥ మన॥

౭౨. గుంద్రనీలరవ్వాలాకుంచచేబట్టి । కూనలమ్మకొలనాడప్పైనామయి
వచ్చే। పట్టుపచ్చాలకుంచచేబట్టి। విసుకమ్మకొలనాడప్పైనామయి
వచ్చే॥ మన॥

౭౩. కోటివైడూర్యములాకుంచచేబట్టి। కీర్వాణికొలనాడప్పైనామైవచ్చే
ఘనగోమేధికములాకుంచచేబట్టి। ఘనముగమహాలక్ష్మికొలనాడ
వచ్చే॥ మన॥

౭౪. చక్కనిపుష్యరాగములకుంచచేబట్టి। జక్కులమ్మకొలనాడప్పైనా
మైవచ్చే । పాలపొగడములాలకుంచచేబట్టి । పోతన్నకొలనాడప్పై
నామైవచ్చే॥ మన॥

౭౫. కూరిమిపోసిలములాకుంచచేబట్టి। వీరన్నకొలనాడ వెడలీతావచ్చె
చలగూచుఅక్కల్లువన్నెమీరగను। కొలనాడిరావేళకోలాహలముగ
నవా ॥ మన॥

౭౬. కొలనాడివచ్చేటి అక్కలనుజూ ॥ పోతన్నవిరన్న పరులీడివచ్చి।
పురమునజొచ్చిరిపోతన్ననాల్గు । ఉరవాజలనమూశీ తాళములు
వేశె॥ మన॥

౭౭. తూర్పువాకిటానునిలచినకల్లు। తుమ్మిపూలుమేముతెచ్చితిమనరీ।
తుమ్మిపూలునుమీరుగొల్తురైనాను। తియ్యాగోతలుపూలా తాళా
ములాను॥ మన॥

౭౮. దక్షిణపువాకిటనిలచినకల్లు। తామరపూలూమేముతెచ్చితిమనిరీ।
తామరపూవ్వులుమీరుగొల్తురైనాను । తియ్యాగోతలుపూలతాళా
ములాను॥ మన॥

౧౯. పడమరవాకిటనిలచినక్కల్లు! పసుపుబంతు మేము దెచ్చితిమనిరీ; పసుపుబంతులుమీరుగోల్తురైనాను తియ్యారోతలుపూలాత్రాళ్ళాములాను॥ మన॥

౨౦. వుత్తరపువాకిటనిలచినక్కల్లు! పత్తివత్తులపట్టిదెచ్చితిమనిరీ । పత్తివత్తులుమీరుగోల్తురైనాను। తియ్యారోతలుపూలత్రాళ్ళాములాను॥

౨౧. అక్కల్లు నిలచినపలుకూలవిని! గ్రక్కూనవీరన్నకదలీవచ్చేనూ।తాళిమేళములనూత్రాచసుకోని। త్రాళ్ళాములనుదీసితలుపూల దెరచె॥మ॥

౨౨, కొలనాడినా వుదకంపసిడిపళ్లేములో!గ్రక్కోనియేడుగురు అక్కాలాచ్చిరి।కొలనాడినక్కల్లు యానగ్రహోన।కుదురుగాగూర్చిండికోరసాగిరి॥ మన॥

౨౩. కొలనాడి అక్కల్లు మేమిగోరిరి। పసుపుకుంకుమపరిమెళ గంధము గోరిరి। కొలనాడిఅక్కల్లు మేమిగోరిరి । జాజిసంపెంగామల్లెపూలుగోరిరి॥ మన॥

౨౪. కొలనాడి అక్కల్లుమేమిగోరిరి । కొల్లాగపూజాలు జేయాగోరిరి। కొలనాడి అక్కల్లుమేమిగోరిరి । కొల్లాగధూపదీపములూగోరిరి॥ మన॥

౨౫. కొలనాడి అక్కల్లు మేమిగోరిరి । చలిమిడిపానకము వడాపప్పు గోరిరి । కొలనాడి అక్కల్లుమేమిగోరిరి। పాలుచక్కెరమామిడిపళ్ళూ గోరిరి॥ మన॥

౨౬. కొలనాడిఅక్కలు మేమిగోరిరి। అంటీనారింజజామపళ్ళు గోరిరి। కొలనాడిఅక్కల్లు మేమిగోరిరి। ఫాలఖర్జూరాదానిమ్మపళ్ళు గోరిరి ॥ మన ॥

౨౭. కొలనాడి అక్కల్లుమేమిగోరిరి। పనసజంబూద్రాక్షపళ్ళు గోరిరి । కొలనాడిఅక్కలుమేమిగోరిరి। కమలాల్బత్తాం నారింజపళ్ళుగోరిరి॥ మన॥

౨౮. కొలనాడిఅక్కల్లు యేమిగోరిరి। పంపరమనసల నారాస్పపళ్యాగోరిరి। కొలనాడిఅక్కల్లు యేమిగోరిరి। జీడిబాదముసారపప్పులుగోరిరి॥ మన॥

౨౯. కొలనాడిఅక్కల్లు యేమిగోరిరి। తేనెనారికేళఫలములుగోరిరి।కొలనాడి అక్కల్లు యేమిగోరిరి। కూరాటిపప్పు పచ్చళ్ళుగోరిరి॥ మన॥

౩౦. కొలనాడి అక్కల్లుయేమిగారిరి। పరమాన్నమావునెయ్యిఅన్నముగారిరి। కొలనాడి అక్కల్లుయేమిగారిరి। మేలయినపిండివంటలనుగారిరి॥ మన॥

౩౧. కొలనాడి అక్కల్లుయేమిగారిరి। పులుసుబాయను తియ్యాపేరుగుకోరిరి। కొలనాడిఅక్కల్లుయేమిగారిరి। వెలలేని చీరెరెవికలనుగారిరి॥ మన॥

౩౨. కొలనాడిఅక్కల్లు యేమిగారిరి। పరిమళముగువక్క పొడిసిగోరిరి। కొలనాడిఅక్కల్లు యేమిగారిరి। తెల్లనీతమలపాకులను గారిరి॥ మన॥

౩౩. కొలనాడిఅక్కల్లుయేమిగారిరి। అష్టభోగమ్ములు అమరగారిరి। కొలనాడిఅక్కల్లుయేమిగారిరి। శుభమగు పెళ్ళిళ్ళుసేయుగారిరి॥ మన॥

౩౪. యీకొలనుగొలచినాకావుపేరేమి। కావుశ్రీమావయ్య కల్పవృక్షమ్ము। యీకొలనుగొలచినాఅతినాపేరేమి। అతివెసమిలత్తయ్య అరటివృక్షమ్ము॥ మన॥

౩౫. అయోధ్యస్థానకానవెలకొనుచుండి। అయోధ్యరామలసన్నిధాన వెలశినకామేశ్వరి కొలనాడరమ్మి। ప్రయాగస్థానకానవెలకొనుచుండి। శ్రీమాధవస్వామిసన్నిధానవెలశిన కామేశ్వరికొలనాడరమ్మి॥ మన॥

౩౬. వారణాసిస్థానకానవెలకొనుచుండి। విశ్వేశ్వరస్వామిసన్నిధాన వెలశినకామేశ్వరికొలనాడరమ్మి। ద్వారకాపురిస్థానకానవెలకొను

చుండి । ద్వారకేశ్వరస్వామిసన్నిధాన వెలశినకామేశ్వరికొలనాడ
రమ్మి॥ మన॥

౮౭. జగన్నాథంస్థానకానవెలకొనుచుండి। జగన్నాథస్వామి సన్నిధా
నవెలశినకామేశ్వరి కొలనాడరమ్మి। అలసవల్లిస్థానకానవెలకొను
చుండి । శ్రీసూర్యనారాయణస్వామి సన్నిధానవెలశినకామేశ్వరి
కొలనాడరమ్మి॥ మన॥

౮౮. శ్రీకాళహస్తింస్థానకానవెలకొనుచుండి । శ్రీకాళహస్తీశ్వర స్వామిసన్ని
ధానవెలశినకామేశ్వరి కొలనాడరమ్మి। సింహాచలంస్థానకానవెల
కొనుచుండి। సింహాద్రి అప్పన్నసన్నిధాన వెలశినకామేశ్వరి కొల
నాడరమ్మి॥ మన॥

౮౯. పిఠాపురంస్థానకానవెలకొనుచుండి। కుక్కుటేశ్వరస్వామిసన్నిధా
నవెలశిన కామేశ్వరికొలనాడరమ్మి। చాల్లంగిస్థానకాన వెలకొను
చుండి। చాల్లంగేశ్వరస్వామి సన్నిధానవెలశినకామేశ్వరి కొలనా
డరమ్మి॥ మన॥

౯౦. రాజమహేంద్రవరంస్థానకాన వెలకొనుచుండి । రాజగోపాల
స్వామిసన్నిధాన వెలశినకామేశ్వరికొలనాడరమ్మి। శ్రీదాక్షారామం
స్థానకానవెలకొనుచుండి। శ్రీభీమేశ్వరస్వామి సన్నిధానవెలశినకా
మేశ్వరి కొలనాడరమ్మి॥ మన॥

౯౧. కోటిపల్లిస్థానకానవెలకొనుచుండి। సోమేశ్వరస్వామి సన్నిధాన
వెలశినకామేశ్వరికొలనాడరమ్మి। ముక్తేశ్వరంస్థానకాన వెలకొను
చుండి । ముక్తేశ్వరస్వామి సన్నిధాన వెలశిన కామేశ్వరికొలనాడ
రమ్మి॥ మన॥

౯౨. శ్రీభద్రాద్రిస్థానకాన వెలకొనుచుండి। శ్రీసీతారాముల సన్నిధా
నవెలశినకామేశ్వరి కొలనాడరమ్మి। బెజవాడకృష్ణా స్థానకానవెల
కొనుచుండి। మల్లికార్జునస్వామి సన్నిధానవెలశిన కామేశ్వరికో

౯౩. శివగంగ స్థానకాన నెలకొనుచుండి । గోపాలస్వామి సన్నిధాన వెలశినకామేశ్వరి కొలనాడరమ్మీ । శ్రీమోపిదేవిస్థానకాన నెలకొనుచుండి। సుబ్రహ్మణ్యేశ్వర స్వామిసన్నిధాన వెలశిన కామేశ్వరికొలనాడరమ్మీ॥ మన॥

౯౪. పెదకళ్ళేపల్లిస్థానకాన నెలకొనుచుండి । శ్రీనాగేశ్వర సన్నిధాన వెలశినకామేశ్వరి కొలనాడరమ్మీ । విశ్వనాధపల్లి స్థానకాన నెలకొనుచుండె । విశ్వేశ్వరస్వామి సన్నిధాన వెలసిన కామేశ్వరి కొలనాడరమ్మీ॥ మన॥

౯౫. శ్రీహంసలదీవిస్థానకాన నెలకొనుచుండి। శ్రీవేణుగోపాల స్వామి సన్నిధాన వెలశిన కామేశ్వరి కొలనాడరమ్మీ। మూరితోటస్థానకాన నెలకొనుచుండి । ముక్తీశ్వర స్వామిసన్నిధాన వెలశిన కామేశ్వరి కొలనాడరమ్మీ॥ మన॥

౯౬. శ్రీభట్టిప్రోలుస్థానకాన నెలకొనుచుండి। శ్రీపితలేశ్వర స్వామిసన్నిధాన వెలశిన కామేశ్వరి కొలనాడరమ్మీ। తెనాలిస్థానకాన నెలకొనుచుండి। శ్రీరామలింగస్వామి సన్నిధాన వెలసినకామేశ్వరి కొలనాడరమ్మీ॥ మన॥

౯౭. పొన్నూరుస్థాన కాననెలకొనుచుండి । భావనారాయణ స్వామిసన్నిధాన వెలశిన కామేశ్వరికొలనాడరమ్మీ । నెల్లూరుస్థానకాననెలకొనుచుండి । మూలస్థానేశ్వరస్వామి సన్నిధాన వెలశినకామేశ్వరికొలనాడరమ్మీ॥ మన॥

౯౮. కాళహస్త్రిస్థానకాన నెలకొనుచుండి । కాళహస్త్రీశ్వర స్వామి సన్నిధాన వెలశినకామేశ్వరికొలనాడరమ్మీ। చన్నపట్నంస్థానకాన నెలకొనుచుండి । కందస్వామి సన్నిధాన వెలశినకామేశ్వరి కొలనాడరమ్మీ॥ మన॥

౯౯. పుదేపిస్థానకాన నెలకొనుచుండి। పుమామహేశ్వరస్వామిసన్నిధాన వెలశినకామేశ్వరికొలనాడరమ్మీ । సుబ్రహ్మణ్యంస్థానకాన నెల

కొనుచుండి। సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సన్నిధానవెలసిన కామేశ్వరి కొలనాడరమ్మి॥ మన॥

౧౦౦. చోళపురిస్థానకాన నెలకొనుచుండి । జగదీశ్వరస్వామిసన్నిధాన వెలసిన కామేశ్వరి కొలనాడరమ్మి । మళయాళంస్థానకాన నెలకొనుచుండి । మహాశక్తేశ్వరస్వామి సన్నిధానవెలసిన కామేశ్వరి కొలనాడరమ్మి॥ మన॥

౧౦౧. అనంతశయనం స్థానకాన నెలకొనుచుండి । అనంతపద్మనాభస్వామిసన్నిధానవెలసిన కామేశ్వరి కొలనాడరమ్మి । తిరుచినాపల్లిస్థానకాననెలకొనుచుండి । తిరుచునాపల్లేశ్వరస్వామి సన్నిధానవెలసినకామేశ్వరి కొలనాడరమ్మి॥ మన॥

౧౦౨. తిరుప్పగిరిస్థానకాననెలకొనుచుండి। చంద్రమౌళీశ్వరస్వామిసన్నిధానవెలసిన కామేశ్వరికొలనాడరమ్మి । శృంగేరిస్థానకాన నెలకొనుచుండి। ఆదిపీఠేశ్వరస్వామిసన్నిధానవెలసిన కామేశ్వరికొలనాడరమ్మి॥ మన॥

౧౦౩. కొల్లాపురిస్థానకాన నెలకొనుచుండి । కొల్లాపురేశ్వరస్వామి సన్నిధానవెలసిన కామేశ్వరి కొలనాడరమ్మి । విరూపాక్షం స్థానకాన నెలకొనుచుండి । విరూపాక్షేశ్వరస్వామిసన్నిధానవెలసిన కామేశ్వరికొలనాడరమ్మి॥ మన॥

౧౦౪. తాడిపత్రిస్థానకాననెలకొనుచుండి । తాపసాధీశ్వర స్వామిసన్నిధాన వెలసినకామేశ్వరి కొలనాడరమ్మి। గుత్తిస్థానకాన నెలకొనుచుండి। గోపాలస్వామి సన్నిధానవెలసిన కామేశ్వరికొలనాడరమ్మి॥ మన॥

౧౦౫. శ్రీశయిలంస్థానకాననెలకొనుచుండి। శ్రీమల్లికార్జునస్వామిసన్నిధానవెలసినకామేశ్వరికొలనాడరమ్మి। కోటప్పగిరిస్థానకాన నెలకొనుచుండి । కోటేశ్వరస్వామిసన్నిధాన వెలసిన కామేశ్వరి కొలనాడరమ్మి॥ మన॥

౧౦౬. తుంగళగిరిస్థానకాన నెలకొనుచుండి । తుంగశాద్రి నృసింహస్వామిసన్నిధాన వెలశినకామేశ్వరి కొలనాడరమ్మీ । అమరావతిస్థానకాననెలకొనుచుండి । అమరేశ్వరస్వామి సన్నిధానవెలశినకామేశ్వరికొలనాడరమ్మీ॥ మన॥

౧౦౭. కొల్లిపరస్థానకాననెలకొనుచుండి । ఆకుతోటలో వెలశిన కామేశ్వరీ కొలనాడరంమీ । కొల్లూరుస్థానకాన నెలకొనుచుండి। భోగేశ్వరస్వామి సన్నిధానవెలశిన కామేశ్వరి కొలనాడరంమీ॥మన॥

౧౦౮. కోటిపల్లిస్థానకాన నెలకొనుచుండి । సోమేశ్వరస్వామిసన్నిధాన వెలశినకామేశ్వరికొలనాడరమ్మీ । పెల్లటూరుస్థానకాన నెలకొను చుండి । అగస్త్యేశ్వరస్వామి సన్నిధాన వెలశిన కామేశ్వరి కొల నాడరమ్మీ॥ మన॥

౧౦౯. కొలనూజలకమాడికొలాలెత్తిరి । కొలనూజలక మాడికొలలుడించిరీ । కొలనుజలకామాడి కోటిపాపముల । మెటాగల్పుకపుణ్యబాటగనుగొనిరీ॥ మన॥

౧౧౦. యెవ్వరూ యీకొలను యెవరూగొలచినా । పాటిల్లగను అష్ట భాగ్యముల్గలుగు । యింటింటయీకొలను యెవరూ గొలచిన। వెంటనెశుభములు వాయివేలుగలుగు॥ మనమాడిపాలకొలను॥

౧౧౧. ఘనశ్రీఆదిలక్ష్మీ కామేశ్వరమ్మ । పాదశేవకుడగుచూ పాటిల్లుచున్న । పొలగుడుతంగిరాల శేషయాఖ్యుడు । జేసెనికొలనుపాటచెన్నమీరగను॥ మనమాడిపాలకొలను॥

కామేశ్వరికొలనుపాట.

సంపూర్ణము.

శ్రీరస్తు.

లాలిపాట.

లాలిశ్రీగోపాల । లాలిభూపాలా । లాలిభక్తనుకూల।
లాలిశ్రీలోలా ॥ లాలి॥

౧. కదలకను దేవకి యుదరములో నెట్లు । వాదిగుండె వెలసితివో । వా యొయ్యారిబాలా । మోదముతో యశోద ముద్దుకుమారా । మోదము కుర్కొకాళింగమర్ధనాకూర॥ లాలి॥

౨. సన్నుతాంగులచీరెలన్నిచేకొని । పొన్నమానెక్కికూర్చున్న సుకుమార । ఖిన్నులైగోపికలుమన్నించమనుచు। నన్నివిధములవేడ। నవ్వుచుంటివ ॥ లాలి॥

౩. యుల్లమలరగపశిడి । బిల్లముకోరు । కొల్లగావూదేటి, గోకులోద్భవా । గొల్లగృహములలోకి మెల్లగాబోయి । చల్లపాలునుత్రాగ । జననమైనావా ॥ లాలి॥

౪. భామలకొంగులను । బట్టిలాగగను । తామసంబుతోవారు । తగవులను శేయ । యేమియెరుగనని । యశోదతోడ । వేమారుబలికితివ। వేణుగోపాలా॥ లాలి॥

౫. పనిలేకపలుగాకి । పనులకుచబోయి । దినదినముయా గీలుదెచ్చుచుంటీవా । వనితలంవగుతలలు। వంచుకునితాగ । వెనుకనుంచిరాళ్ళు । వేసివచ్చితివా॥ లాలి॥

౬. గొల్లభామలు రేపల్లెవాడలో । కొల్లగానుస్త్రీళ్ల । కడవలను తేగ।। ల్లుచేకడవలను । చిల్లులుగజేసి। నల్లనయ్యావేగ యిల్లుచొచ్చితివా

౭. కుదురగుగోపికల । గుబ్బలనుపట్టి । మోదమలర మోవినీ। మునిపంటనొక్కి। గదసిఅధరముగ్రోలి । ఘనరతులదేలి। మదలకనువచ్చితివ । మాచిన్నికృష్ణా॥ లాలి॥

౮, వాసిగా శ్వేతపుర । వాసవరచన్న । కేశవవతారమను । కరుణిం చుచున్న । శ్రీశతంగిరాల శేషకవినన్న । పశితీవ్రయ్యాలలో । బవళిం చుమన్న ॥ లాలి ॥

జోల పాట.

జోజో జోజో శ్రీరామచంద్రజోజో । జోజో రఘుకుల । సోమసీ తేశ ॥ జోజో ॥

౧. అంగనాలెల్ల శ్రీరంగరంగనుచు । శృంగారమగుపాటల్ సొగసుగా బాడ । రంగమందిరమున నుప్పొంగుచునునీవు । బంగారుతొట్లలో । బవళించియుండు ॥ జోజో ॥

౨, సచ్చిదానందనీసరిదైవమేది । కుత్సితుండగు సోమకునిగూల్చితీవి । హెచ్చైనవేదముల్ । తెచ్చివజునకును । మెచ్చియిచ్చినధీర । మత్స్యా వతార ॥ జోజో ॥

౩. శరణుశరణనినిన్నే । చేరిగొలచూచు । సురలందరునుగూడి । మొ రలీడగాను । మొరవినిమందర । గిరిమోచివేశీ । కరుణించినట్టిశ్రీ కూర్మావతార ॥ జోజో ॥

౪, అమరయేలరా । శ్రితజనపాల । పరమభక్తనుకూల । పాపసం హార । హిరణ్యాక్షునిబట్టి । యింపుతోజంపి । ధరగూలవేసిన । వరహావతార ॥ జోజో ॥

౫. రొడజేశీవేడప్ర । హ్లాదునిబ్రోవ । వుదయించితివినీవు । వుక్కు స్తం భమున । కదలకను । హిరణ్యాకశిపునిబట్టి । వధియించినట్టిశ్రీ । వు గ్రనరశింహ్వా ॥ జోజో ॥

౬. బలిచక్రవర్తిచే । భూదానమంది । యిలస్వర్గములు నిండియుంటి వాకేళ్ల । అలనాగలోకమున । అధిపతిగజేసి । విలసిల్లుచుండేటి వామనావతార । జోజో ॥

౭. గర్జించికార్తవీర్యార్జునునినీవు । కతములుఖండించిగర్వమణచితి వి । వర్జించి దీనులను వర్ధిల్లజేసే । దుర్జనసంహార ఘోరపరశు రామా ॥ జోజో ॥

౮. ఘనముగు శివునిల్లు । గన్నమునబట్టి । చను దెంచి రావణుని। సంహ రించితివి । వనచరులు గొనియాడ । వేగ నయోధ్య । జానకితో జేరిన జయ రామచంద్ర॥ జోజో॥

౯. చలగుచు నయాదవ । కులమందు నీవు । వెలశి భక్తుల నెల్ల। వేగ బ్రోచితివి । అలనసురుల నుబట్టి । నణచితివి ధువిని। బలరాముడని జనులు బిలువ సాగిరి ॥ జోజో॥

౧౦. ముర యొంచును సుర మునులు । ముదముతో వేడ । కరుణించి మ్లేచ్ఛాదిక పటులనుద్భంచ । వర భక్తులకు దివ్య వరములొసగంగ। విరివిగా బుద్ధావ । తారమెత్తితివ॥ జోజో॥

౧౧. సలలితంబుగ నీదు । సద్గుణంబులను । యిల భక్తులెల్ల । కొనియాడు చుండగను । నీలవర్ణ శరీరావు । నేలమితో బ్రోవు । కలుషముల నెడబాపు । కలికావతార ॥ జోజో॥

౧౨. ఘనుల సోమాదిత్య । లనువు రాజనులు । సనకాదిమునులెల్ల। సన్నుతింపగనూ । జానకిని చేబట్టి । జయ భేరి వేసి । మనసు రంజిల్లేటి మా రామమూర్తి॥ జోజో॥

౧౩. వాసిగా శ్వేతపుర । వాసవరవన్న। కేశవవతారనినే। కొనియాడుచున్న । శ్రీశ తంగిరాల। శేషకవినన్న । వేసరిని వుయ్యాల। లూచుచు నేనున్న ॥ జోజో॥

మేలుకొలుపు - రాగం . భూపాళం.

తెల్లవారివచ్చె । కల్లగాదుర సామి । యి తెల్లబయలాయెలేరా। పల్లవధరనాదు । యుల్లము రంజిల్ల । కొల్లగ గూడితివి లేరా॥ తెల్ల।

౧, కాసుల పేరునీ । కేశపాశము దగిలె । దీసుకొందము గాని లేరా। వేసారకను కోడి । కూసేటి కల్లాయ్యె దాసామనోల్లాస లేరా॥ తెల్ల॥

౨. ఊరిజనులు బదా । జారుల వెంటను । జేరి వదరుగ సాగె లేరా । ఆవడ శేషుడు । దూరము మాయిల్లు। జేరవలెను కృష్ణా లేరా॥ తెల్ల।

౩. పచ్చలజలతనీ । పచ్చడము క్రింద । బొచ్చె వెతుకగవలెలేరా। యిచ్చ తో నీవు నా। ముచ్చట దీర్చెటి । అచ్యుత శ్రీకృష్ణ లేరా॥ తెల్ల॥

౪. బన్నసరమునీ । వెన్నక్రిందనుజిక్కి । యున్నదిగో పాలలేరా। స
న్నుతాంగులుజూడ। చిన్నతనమవును । మన్నించి వేగ మేలేరా॥ తె॥

౫. ముక్కువుడకనీ । పక్కక్రిందను బడి। జక్కనున్నది వేగ లేరా। నిక్క
ము నామగడు । పెక్కుమాటలాడు। మ్రొక్కెద శ్రీకృష్ణా లేరా॥

౬. నవ్వులాటల వేళ చెవ్వగవ్వల దుద్దు । యెవ్వైన నో బడెలేరా। పు
వ్వుబోణులు జూచి । నవ్వరే కైతె । మువ్వంపు నా సామి లేరా॥ తె॥

౭. బంగారు మెడగూళ్లు । రంగాగుసిపోవతె । రెంగుకేద బడెలేరా।
అంగనామణులాకీ । సంగతి జెలసిన । భంగమొచ్చును గాని లేరా॥

౮. పచ్చలపతకము । ఎచ్చటబడినాదో । హెచ్చుగనే జూతు లేరా।
చెచ్చెరముగ చెల్లె। లొచ్చునేము గాని । సచ్చిదానందుడ లేరా॥ తె॥

౯. కుడిచైతంగరమునీ । మెడక్రిందికినిజారి । బడిదొరుకకున్నాది లేరా
ఘడియప్రొద్దుకన్న । కాలము లేదు పా। లడలి శకునము కలేరా॥

౧౦. చక్కనివానల్లముక్కలచీరెనీ । పక్కకిందనుబడె లేరా ।
మక్కువతో నన్ను పెక్కురతులగూడి। సొక్కియున్నావిక లేరా॥

౧౧. గొబ్బున నాగబ్బి గుబ్బలుకరముల । కబ్బబట్టెటి సామి లేరా।
నిబ్బరమా మదిత గబ్బుజేస్తివి । అబ్బరంపు సామి లేరా॥ తెల్ల॥

౧౨. మక్కువ చెక్కిలి । నొక్కిన నొక్కులు । జక్కజేసుకొందు లేరా।
రక్కసియగుయత్త । చిక్కులబెట్టును । గ్రక్కున నా సామి లేరా॥

౧౩. కమ్మని మధురాను । గుమ్ముగుమ్మని గ్రోలే । చిమ్మనియడి గేవు లేరా
కమ్మని మోవినీ । కమ్మనుచునోసట । బ్రహ్మక్రాంశునాడు లేరా॥

౧౪. మదముతో నా మోవి । గదియపంటనునొక్కు । సదయుడ నీవిక
లేరా । మృదువగు నీమాట । కెదురాడజాలక । బెదిరి యున్నాని
క లేరా॥ తె॥

౧౫. ముచ్చటగ మేన । బూసిన అత్తరు । హెచ్చువాసన బాడమె లేరా।
వెచ్చనిజలకము । దెచ్చి వసరెంచుక । జెచ్చెరబోవలె లేరా॥ తె॥

౧౫. సూటిగ ఆబ్రహ్మ । దీటుగమనలను । కూటమిగుది గూర్చెలేరా।
కోటిమన్మథరూప । హాటకాంబరధర । సాటివారలు మెచ్చ లేరా॥

౧౬. వాసిగ శ్వేతపు । రీశవర శ్రీచన్న । కేశవని కవేగ లేరా । శ్రీశతంగి
రాల। శేషయకవి నేలు । దాసదోసవినాశ లేరా॥ తె॥

పెండ్లి పాటలు.

సంపూర్ణము.

శ్రీరస్తు.

శ్వేతపురిజావళీలు.

రాగం - కాంబోది - ఆదితాళం.

బాలనిన్నేకోరియున్నదిరా । ఓరోరిజాణా । బాలనిన్నేకోరియు
న్నదిరా । బాలనిన్నెకోరికోస్తై । బాళిగొన్నది । జాలమేలర॥ బా॥

౧. యల్లమందునీదు సుగుణ । మెల్లదలచిదలచిమదిని । తల్లడిల్లుచుండె
గుండెరుల్లు మనగ । చల్లనియీవెన్నెలలో । మల్లెపూలపాన్పుపైని
అల్లిబిల్లికనివేగ । కొల్లగానునిన్నుగూడ॥ బా॥

౨. కాళ్లకందెల్కడియాలుతుమ్మ । కాయగొలుసుల్ । పావడాల్। వే
ళ్లమట్టెల్ బెట్టినాదీ వేడుక మీరా । తెల్లగళ్ల చీరెగట్టి । తీకాముఖమ
ల్ రవికెదొడగి । పల్లవాస్త్రికేళినీదు । యల్లమలర జేయుటకు॥

౩. కరమునాల్గు వేళ్లకును । మరియు చినురత్నాలవుంగరముల్ । పెట్టు
కొనినెంతో । ఘనముగలుబల్ । మురుగులుబోచిలుమేతా। మురిడి
గొలుసులుధరియించి । సరసమాడదలచినీపై । విరహవేదనబడు
చు॥ బాల॥